

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు శనివారం 25 నవంబర్ 2023 www.navatelangana.com

త్రిముఖ పోటీ..!


మిర్యాలగూడ నియోజకవర్గం

- గెలుపుపై నేతల్లో టెన్షన్
- ధన, ప్రజాబలం మధ్యనే ఎన్నికలు
- ప్రచారంలో దూసుకెళ్తున్న అభ్యర్థులు
- ఎత్తులకు పైఎత్తులతో ప్రచారాలు
- పేలుతున్న మాటల తూటాలు
- రసవత్తరంగా మారిన మిర్యాలగూడ







రాజకీయంగా చైతన్యం కలిగిన మిర్యాలగూడ నియోజవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. నువ్వా నేనా అనే రీతిలో అభ్యర్థులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మిర్యాలగూడ పట్టణం, మిర్యాలగూడ మండలం, వేములపల్లి, మాడుగుల పల్లి, దామరచర్ల, అడవి దేవుల పల్లి మండలాలు ఉన్నాయి. సుమారు రెండు లక్షల 31వేల ఓటర్లు ఉండగా అత్యధికంగా 90 వేలకు పైగా బీసీలు ఉన్నారు. వీరితోపాటు రెడ్డి, ఆర్యవైశ్యులు, ముస్లిం, గిరిజన సామాజిక వర్గ ఓటర్లు అత్యధికంగా ఉన్నాయి. మెజార్టీ ఓటర్లు ఎటువైపు మగ్గితే ఆ పార్టీ గెలిచే అవకాశముంది.

నవతెలంగాణ మిర్యాలగూడ

ఈ నియోజకవర్గంలో సీపీఐ(ఎం), బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులతో పాటూ మరో 19 మంది పోటీ పడుతున్నారు. ఇందులో సీపీఐ(ఎం) కాంగ్రెస్ తరపున రెడ్డి సామాజిక వర్గం, బీఆర్ఎస్, బీజేపీ కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారై ఉన్నారు. మొత్తంగా 23 మంది పోటీలో ఉండగా రెండు ఈవీఎంలు ఉండనున్నాయి. ఇందులో ప్రధానంగా సీపీఐ(ఎం), బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే తీవ్ర పోటీ నెలకొంది. ఈ ముగ్గురిలోనే ఒకరు విజేతగా నిలుస్తారని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపేరేది అనేది నేతల్లో టెన్షన్ నెలకొంది. దీంతో మిర్యాలగూడ రాజకీయం రసవత్తరంగా మారింది.

ముగ్గురి మధ్యనే పోటీ..

ఈ నియోజకవర్గంలో ప్రధానంగా సీపీఐ(ఎం), బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోటీ నెలకొంది. సీపీఐ(ఎం) నుండి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, కాంగ్రెస్ తరపున బత్తుల లక్ష్మారెడ్డి పోటీపడుతున్నారు. వీరిలో జూలకంటి రంగారెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రాతినిధి వహించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పాటు మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసి నియోజకవర్గం పై పూర్తిస్థాయిలో పట్టు సాధించి ఉన్నారు. నియోజవర్గంలో జూలకంటి రంగన్న అంటే తెలియని వారు లేరు. ఎవరికి ఈ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుండే నాయకుడిగా పేరుగాంచారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా నాయకుడిగా మంచి పేరుంది. తన హయాంలోనే అభివృద్ధి జరిగిందని ప్రజలకు విరుస్తున్నారు. బీఆర్ఎస్ నుండి పోటీలు భాస్కరరావు ఇప్పటికి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. మూడోసారి హ్యాట్రిక్ కోసం పోటీ పడుతున్నారు. నియోజవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశారని మరో మారు అవకాశ ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వం చేపట్టిన

మిగతా 4లో...



తెలంగాణలో బీఆర్ఎస్‌ను బొంద పెట్టడం ఖాయం

- బీర్ల ఐలయ్యను 50వేల మెజార్టీతో గెలిపించాలి
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తెలంగాణలో 4కోట్ల మంది ప్రజలు బీఆర్ఎస్‌ను బొంద పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని సైదాపురంలో బీర్ల ఐలయ్య గెలుపును కాంక్షిస్తూ విజయోత్సవ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చెంచలగూడ జైల్లో డబుల్ బెడ్ రూమ్ కట్టించి ఇస్తామన్నారు. ఆయనతోపాటు ఆయన కుమారున్ని కూతురిని అందరినీ జైల్లో వేయడం ఖాయమన్నారు. ఒక్కన్ని కొట్టేందుకు కాంగ్రెస్ వాళ్లు 8 మంది వస్తున్నారని అంటున్నారని పదివేల ఎకరాల భూమిని ఆక్రమించుకొని వందల కోట్లు దోచుకున్న వ్యక్తిపైకి రావద్దా అని ప్రశ్నించారు. ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లు వేసి కూడా వాటిని లీకూలు చేయించిన ఘనత కేసిఆర్‌కి దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి లేక తల్లిదండ్రులకు భారం కాలేక ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేద వ్యక్తం చేశారు. ప్రవళిక లాంటి ఆడబిడ్డ ఆత్మహత్య చేసుకుంటే విచిత్ర వాదనలు చేస్తున్నారన్నారు.పదేండ్ల తెలంగాణలో అదికారం లో ఉన్న కేసీఆర్ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు కానీ ఆయన కుటుంబాలలో

మిగతా 4లో...

బీజేపీ,బీఆర్ఎస్ కాంగ్రెస్‌లను ఓడించండి

- ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

నవతెలంగాణ -వలిగొండ

ఎన్నికల్లో పోటీ చేస్తూ ఒకరినొకరు విమర్శించుకునే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒకే రకమైన విధానాలను అనుసరిస్తూ ప్రజలను దోచుకొని ఎన్నికల్లో వందల కోట్లు కుమ్మరిస్తున్నాయని వీరందరినీ ఓడించి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహను గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ ప్రజలను కోరారు. శుక్రవారం యాదాద్రిభువనగిరి వలిగొండ పట్టణంలో నిర్వహించిన సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. దేశాన్ని ఏలుతున్న బీజేపీ ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా విస్మరించిందన్నారు. మరొకవైపు ప్రభుత్వ సంస్థలను ఆస్తులను కారు చౌకగా కార్పొరేట్ అధిపతులైన ఆదాని, అంబానీ లకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించి దేశంలో నిరుద్యోగం లేకుండా చేస్తామని ఇచ్చిన



హామీని బీజేపీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చిందని 10 సంవత్సరాలు గడిచినా వాటిని నెరవేర్చలేకపోయిందన్నారు.దేశం అధోగతి పాలు కావడానికి 50 ఏళ్లు ఏలిన కాంగ్రెస్ పార్టీ పుణ్యమేనన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన అభ్యర్థులకు ఓట్లు వేస్తే ప్రజలకు బాధలు మరింత పెరుగుతాయన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకుడని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజలు మూసీ జల కాలుష్యంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తాను ఎమ్మెల్యేగా గెలిస్తే మూసి జల కాలుష్యాన్ని నివారించేందుకు గోదావరి జలాల సాధన కోసం ప్రభుత్వంపై పోరాడుతామని

మిగతా 7లో...

పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులకు పాఠం బోధించిన కలెక్టర్ వెంకట్రావ్



7లో...

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com



ఓటు హక్కును వినియోగించుకోవాలి: అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-హాలియా

జిల్లాలోని హాలియా నియోజకవర్గస్థాయి ఓటర్ల అవగాహన సదస్సు కార్యక్రమం శుక్రవారం స్థానిక నిర్మల హైస్కూల్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛ యుత వాతావరణం లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సమావేశం అనంతరం నిర్మల హైస్కూల్ నుండి హాలియా సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి హాలియా సెంటర్ నందు మానవహారం నిర్వహించి అందరూ ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమకరన్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి కాలిందిని, హాలియా మున్సిపల్ కమిషనర్ కె. వీరారెడ్డి, నందికొండ మున్సిపల్ కమిషనర్ పి. ప్రభాకర్ రెడ్డి, అన్ని మండలాల ఎంపీడీవో లు హాలియా మున్సిపల్ మేనేజర్ ఎండీ. అబ్దుల్ రషీద్, టీఎంసీజీ వసంత్ కుమార్, మున్సిపల్, ఆర్ పి లు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు, ఎస్ హెచ్ జి సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

పెయిడ్ న్యూస్ వివరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి

- అభ్యంతరాలు లేని వాటికే అనుమతి ఇవ్వాలి: కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



పెయిడ్ న్యూస్ వివరాలను ప్రతిరోజు ఎంసీఎంసి కమిటీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ సూచించారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నల్గొండ జిల్లా స్థాయి సమావేశం కమిటీ చైర్మన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్వి కర్ణన్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జియం కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు డీపీఆర్ఓ పి శ్రీనివాస్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి తదితరులు పాల్గొన్నారు. ఇప్పటివరకు ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చిన దరఖాస్తులు, వాటిని పరిశీలించిన విధానం, జారీ చేసిన అనుమతులు,పెయిడ్ న్యూస్ పరిశీలన తదితర అంశాలను చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ఎంసిఎంసి కమిటీ క్రమం తప్పకుండా ప్రతి రోజు పెయిడ్ న్యూస్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రచార ప్రకటనలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అభ్యంతరకర వీడియోలు, సందేశాలు తదితర వాటిపై చర్చించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చే దరఖాస్తులకు సంబంధించి వాటిలోని అంశాలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి అభ్యంతరం లేని వాటికే అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడిపడిన అంశాలను అనునిత్యం నిర్విరామంగా నిశిత పరిశీలన జరపాలని, అవసరమైన వాటిని తగిన రీతిలో రికార్డు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి ఎన్నారై గడ్డంపల్లి రవీందర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ ఉద్యమకారుడు జీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ గడ్డంపల్లి రవీందర్ రెడ్డి బీఆరెస్ పార్టీకి రాజీనామ చేసి నేడు(శనివారం) ఉదయం 11:30 గంటలకు తన అనుచరులతో కలిసి నాగార్జునసాగర్ హిల్ కాలనీ లోని రెడ్డి ఫంక్షన్ హాల్లో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిపారు.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : **Komatireddy Rajgopal Reddy, H.No.2-19, B.Vellemla (v), Narketpally (m), Nalgonda District**

Name of political party : **INDIAN NATIONAL CONGRESS PARTY**

Name of Election : **GENERAL ELECTION TSLA-2023**

Name of the Constituency : **93-MUNUGODE ASSEMBLY CONSTITUENCY**

I Komatireddy Rajgopal Reddy a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Cases(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Spl. JUDICIAL Magistrate of Second Class Court, Bhongir	C.C.No. 852 of 2016	Pending	Sec.188 IPC Disobedience
2.	IV ACMM, Hyderabad	C.C. No. 264/10	Pending	151 Cr. P.C. Cognizable offence to be committed
3.	Junior Civil Judge Court cum JFCM Choutuppal	C.C.No.92 of 2022 distribution of ration cads	Pending	186, 290, 34, 353, 427, IPC Obstructing the public Servant, public Nucence, assault Mischief causing damage during distribution of Ration Cards

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & dates of orders	Description of office (s) and Punishment imposed	Maximum punishment imposed
Nil	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- **KOMATIREDDY RAJGOPAL REDDY**
93-Munugode Constituency

దోనూరిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ



మునుగోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలంటూ ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మర్రిగూడ మండలంలోని లెంకలపల్లి, కమ్మగూడ దామెర భీమనపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం, మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సమస్యలతో పాటు నిరంతరం పేదల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. మండలంలోని శివన్నగూడ రిజర్వాయర్ భూ నిర్వాసితుల సమస్యలు తో పాటు మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ప్రశ్నించే గొంతుకగా దోనూరు నర్సిరెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వాసిపాక ముత్తి లింగం, లక్ష్మయ్య, వెంకటయ్య, నరసింహ పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు

- ఆర్థిక వేత్త దేవ భక్తుని పాపారావు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రముఖ ఆర్థిక రంగ నిపుణులు విశ్లేషకులు దేవ భక్తుని పాపారావు అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా దేశంలో నెలకొన్న ఉద్యోగ ఉపాధి స్థితిగతులపై విద్యార్థులతో చర్చ గోష్టి నిర్వహించారు. ప్రభుత్వ రంగంలో ఉపాధి అవకాశాలు నానాటికి మృగ్యమవుతున్నాయని, విద్యావంతుల్లో ఉద్యోగిత నైపుణ్యాలు సైతం కొరవడటం ఒక విపత్కర పరిణామం అన్నారు. ప్రస్తుతం దేశంలో ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలను విద్యార్థులకు వివరించారు. కృత్రిమ మేధస్సు కారణంగా ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనున్న రీత్యా యువత అప్రమత్తమై సాంకేతికతను పురోభివృద్ధికి ఉపయోగించగలిగే నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, విద్యావేత్త మా రం గోపాల్ రెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె అంజిరెడ్డి, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్డా ప్రశాంతి. డా మారం వెంకట రమణారెడ్డి, డా పండరయ్య ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

జూలకంటి సతీమణి, తనయుడి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మిర్యాలగూడ



సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి సతీమణి జూలకంటి సుజాత, తనయుడు సుందర్ శుక్రవారం ఇంటింటికి వెళ్లి రంగన్నను గెలిపించాలని విస్తృ ప్రచారం చేశారు. జూలకంటి పట్టణంలోని 42, 43 వార్డులలో వందలాది మంది మహిళలతో కలిసి ప్రచారం చేశారు. పేదల కోసం పనిచేస్తున్న జూలకంటి రంగారెడ్డి అసెంబ్లీలో ఉంటే నియోజవర్గ ప్రజల గౌరవం పెరుగుతుందని చెప్పారు. జూలకంటి సుందర్ పట్టణంలోని ఆయా మసీదుల వద్ద ముస్లింలను కలిసి విస్తృత ప్రచారం చేశారు.సెక్యూరిటీజం కాపాడడంతోపాటు ముస్లింలకు అండగా నిలుస్తున్నారని ఆయన హయాంలో ముస్లింల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గోవర్ధన, అరుణ, పూలమ్మ వీరాచారి విష్ణు, లక్ష్మీనారాయణ, హరిబాబు అవాజ్ జిల్లా నాయకులు ఎండి అంజాద్, రవి నాయక్, వదూద్, నాగేశ్వరరావు నాయక్ ఉన్నారు.

జిల్లాను అవినీతి అడ్డాగా మార్చాడు

జగదీష్‌రెడ్డిపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి ఫైర్

నవతెలంగాణ-పెద్దవూర



జిల్లాను అవినీతి అడ్డాగా మార్చిన ఘనత మంత్రి జగదీశ్వర్ రెడ్డికే దక్కిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రముఖ ఎన్ఆర్ఐ గడ్డంపల్లి రవీందర్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీలోని ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో మంత్రి జగదీష్ రెడ్డి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించుకుంటూ రాజకీయం చేస్తున్నారని అన్నారు. తొలి తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ తెలంగాణ తల్లి అని అలాంటి తల్లిని నిరాధారణకు గురిచేసిన వ్యక్తి మంత్రి జగదీష్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాలి సైదిరెడ్డి,తన్నీరు సతీష్‌రెడ్డి నర్సింహ, పోతునూరు సర్పంచ్ తుమ్మ దుర్గమ్మ శ్రీనివాస్, మరియు ఉద్యమకారులు అతని అనుచరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
3
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

మీ సేవకుడిలా పనిచేస్తా మరోమారు గెలిపించండి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-అర్వపల్లి

తుంగతుర్తి నియోజకవర్గం ప్రజల నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.పర్సాయపల్లి, జాజిరెడ్డి గూడెం గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. మహిళలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 9ఏండ్లలో కాలంలో నియోజక వర్గంలోని ప్రతి ప్రాంతంలో ప్రజలతో కలిసి రాజకీయాల కతీతంగా ప్రతి ప్రాంతంలోనూ మౌలిక వసతులు కల్పించామన్నారు. ప్రజలు అభివృద్ధిని ఆదరించి తనను మూడోసారి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ కాబోయే సీఎంకేసీఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేశ్‌గౌడ్ ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కొప్పుల భరత్‌రెడ్డి, ఎర్ర నర్సయ్య.పి. యుగంధర్, తోట లింగయ్య, జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, కొప్పులసోమిరెడ్డి, సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, నందిని, పున్న హరిప్రసాద్,



మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, వెంకన్న, ఎల్లయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తాలపురం సర్పంచ్ మృతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని భక్తాలపురం గ్రామ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ఓంకారం శుక్రవారం గుండెపోటుతో మరణించారు.కాగా ఆయన పార్థివ దేహానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.అంతిమ యాత్రలో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ తూముల భుజంగరావు,కాంగ్రెస్ మండలఅధ్యక్షులు తూముల సురేష్‌రావు, నాయకులు చింత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు రెండో విడత ప్రచారం ప్రారంభం

నవతెలంగాణ-పాలకవీడు

సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీ రెండో విడత ప్రచారం శనివారం మండలంలోని కోమటికుంటలో ప్రారంభమవుతుందని ఆ పార్టీ మండలకార్యదర్శి కందగట్ల అనంతప్రకాశ్ తెలిపారు.మల్లులక్ష్మీని గెలిపించాలని కోరుతూ ఆయన శుక్రవారం గుడుగుంట్లపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం ప్రజాఉద్యమాల్లో మమేకమై, తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం రాజకీయ వారసురాలుగా, ప్రజలతో మమేకమైతున్న మల్లు లక్ష్మీని గెలిపించాలని కోరారు.పేద ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తున్న మల్లులక్ష్మీకి ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పురుషోత్తంరెడ్డి, వెంకటేశ్వర్లు, మహిళలు పాల్గొన్నారు.

FORMATC-1

DECLARATIONABOUTCRIMINALCASES

(Asperthejudgmentdated25thSeptember,2018,ofHon'blesupremeCourtinWP (Civil)No.536 of 2011 (Public Interest Foundation& Ors Vs Union of India & Anr)

NameandaddressofCandidate :**KOTHAPALLIRENUKA**
H.NO.1-6-141/34/1/2/2SRI RAM NAGAR COLONYSURYAPET(M)SURYAPETDistrict

Nameofpoliticalparty : **INDEPENDENT**

NameofElection :**GENERALELECTIONTSLA-2023**

NameoftheConstituency :**91- SURYAPETASSEMBLYCONSTITUENCY**

IKOTHAPALLIRENUKAacandidatefortheabovementionedelection,declareforpublic information the following details about my criminal antecedents:

(A)PendingCriminalcases

SL NO	Nameofcourt	Case No anddated	Statusof Cases (s)	Section(s)ofActsconcernedand brief description of offence (s)
1	Addl.Judicial First Class Magistrate court Suryapet	FIR.NO. 169/2022 Dt:05/09/2022	Pending	Sec.cr.no.143,188,447,427R/W 149 IPC OF CHIVVEMLA P.S
2	Addl.Judicial First Class Magistrate court Suryapet	FIR NO. 226/2022 Dt:14/10/2022	Pending	Sec.cr.no.447,427,186R/W34IPC OF CHIVVEMLA P.S

(B)Detailsaboutcasesofconvictionforcriminaloffences

Sl no	Nameofcourt&dates of orders	Descriptionofoffice(s)and punishment imposed	Maximumpunishment imposed
Nill	NotApplicable	NotApplicable	NotApplicable

Sd/-KOTHAPALLIRENUKA
91-SURYAPETCONSTITUENCY

Format C-1

Declaration about criminal cases

[As per the Judgment dt. 25th September, 2018 of Hon'ble Supreme Court In WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors Vs Union of India & Anr].

Name and address of Candidate: **KOTHI INDIRA**,
H.No.7-87/1,BalishettiGudem(Village),Shaligouraram(Mandal), nalgonda district. Telnagana.

Name of Political Party : **TELANGANA COMMUNIST PARTY OF INDIA**

Name of The election : LEGISLATIVE ASSEMBLY

Name of the Constituency : 96-THUNGATHURTHI (SC)

KOTHI INDIRA,A candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

SI.No	Name of the court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	1-Prl.Junior Civil Judge Court Malkajgiri.	FIR No.925/2021 Dt. 25-09-2021	Examinaton	34, 427, 448

(B) Details about cases of conviction for criminal offences

SI.No	Name of the court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed	
1	JCJ Cum XXIV Addl MM at Hayathnagar	338,134,187,196	Disposed Dt: 23-02-2023	Settled before lok adalat
2	Not Applicable	Not Applicable	Not Applicable	

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

కమ్యూనిస్టులతో అభివృద్ధి సాధ్యం

• సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీ

నవతెలంగాణ-చింతలపాలెం



కమ్యూనిస్టులతో అబివృద్ధి సాధ్యమని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీ అన్నారు.మండలకేంద్రంలో ప్రచారంలో భాగంగా శనివారం అధికంగా ఉండే గిరిజనులు ప్రచారంలో పాల్గొని ఆమెకు బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా మల్లులక్ష్మీ మాట్లాడుతూ కాంగ్రెస్, టీడీపీ, టీఆర్ఎస్ కాలంలో పేదలకు, కార్మికులకు, రైతులకు న్యాయం జరగలేదన్నారు.చట్టసభల్లో కమ్యూనిస్టులకు ప్రాధాన్యం లేకపోవడంతో ప్రజాసమస్యలు పట్టించుకునేవారు లేరన్నారు.పార్టీ నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడుతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలని పోరాడింది సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు.ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో నను గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. తాను ఈ ప్రాంత ప్రజల సమస్యల పట్ల నిరంతరం పోరాడ్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వెలుగురి జ్యోతి, వట్టెపుసైదులు, మండల ప్రధాన కార్యదర్శి సుందర మౌలేశ్వర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి పుల్లయ్య, వీరబాబు, జానిమియా, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

గాదరికిశోర్‌కుమార్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తన భర్త గాదరి కిశోర్‌కుమార్



గెలిపించాలని కోరుతూ శుక్రవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో. తొర్రూరు రోడ్, జనగామ, సూర్యాపేట రోడ్ ప్రాంతంలో ఆయన సతీమణి గాదరి కమల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుంగతుర్తి శాసన సభ్యుడిగా తన భర్త కిశోర్‌కుమార్ 9ఏండ్లకాలంలో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. నియోజక వర్గంలో సాగు, తాగునీటి కొరతలు లేకుండా కాళేశ్వరం జలాలను రప్పించి చెరువులు, కుంటలతో పాటు వ్యవసాయానికి సాగునీరందించారని వివరించారు.కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజినిరాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కుదురుపాక శ్రీలతరాములు, సంకేపల్లి జ్యోతి,ఫత్తేపురంసరిత, మాజీ ఎంపీపీ సతీష్‌కుమార్, ఎం.జయచందర్, సందీప్‌నేత,సురేష్, అనగందులమల్లేష్, అడ్డబొట్టుచారి, కందుకూరిబాబు, త్రిశూల్ తదితరులు పాల్గొన్నారు.

38వ గనుల భద్రతా వారోత్సవాలు

నవతెలంగాణ-మేళ్లచెర్వు

మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 38 వ గనుల భద్రతా వారోత్సవాలుశుక్రవారం ఘనంగా నిర్వహించారు.మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్‌కు చెందిన మేళ్లచెర్వు,చౌటుపల్లి, వేపల మాధవరం గనులను తనిఖీ బృందం సభ్యులు పరిశీలించి ఆడిట్ చేసి సంతృప్తిని వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా నిర్వహించిన వారోత్సవ ముగింపు సమావేశం సంస్థ ప్రెసిడెంట్ (వర్క్స్) యూనిట్ హెడ్ శ్రీనివాసరావు,తనిఖీ అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సమావేశంలో సంస్థ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ మేళ్లచెరువు, చౌటపలి, వేపల మాదారం గనుల యందు కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వ గనుల శాఖ నిర్దేశించిన



భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తున్నామన్నారు. గనుల లలో పని చేస్తున్న అధికారులు, కార్మికులకు భద్రతపై క్రమం తప్పకుండా శిక్షణ ఇస్తూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూస్తున్నామని తెలిపారు.అలాగే తనిఖీ అధికారులు చేసిన సూచనలు తప్పని సరిగా గమనంలోకి తీసుకొని గనులలో భద్రతా, పర్యావరణ పరిరక్షణకు మరింత చర్యలు తీసుకుంటామని తెలిపారు. 32 వ గనుల భద్రత వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని అలరించాయి.ఈ కార్యక్రమంలో తని,ఆడిట్ అధికారులు ఏ నాగేంద్రకుమార్, వి.కృష్ణయ్య, కె.చంద్రమౌళి, టీ.మురళీధర్, ఏ.నాగేశ్వర్‌రెడ్డి, ఎల్ .ప్రసాద్,జీఎం మైన్స్ శ్రీనివాస్‌రావు,జీఎం(పీఏ) డాక్టర్ నాగేశ్వరరావు, మైన్స్ డీజీఎం అప్పలరాజు, ఏజీఎం సూర్యనారాయణరాజు, ఏజీఎం(పీఏ) శ్రీనివాస్, ఉద్యోగస్తులు, కాలనీమహిళలు పాల్గొన్నారు.

త్రిముఖ పోటీ ...!

మొదటిపేజీ తరువాయి...

అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. పార్టీ అధిష్టానం ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ మున్సిపల్ ఫ్లో లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి బరిలో నిలిచారు. తాను గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు.

ధన, ప్రజాబలం మధ్యనే ఎన్నికలు..

నియోజవర్గంలో ధన, ప్రజా బలం మధ్యనే ఎన్నికల జరుగుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థులు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేందుకు వెనుకాడడం లేదు. బీఆర్ఎస్ అభ్యర్థి ఇప్పటికే 20 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు ప్రచారం ఉంది. పోలింగ్ వరకు దీనికి రెట్టింపు స్థాయిలో ఖర్చు చేస్తారని ప్రచారం నడుస్తుంది. ప్రధానంగా ఓటుకు కనీసం రూ.2వేలు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. 20 కోట్లతో ఓట్లను కొనాలని చూస్తున్నట్టు కూడా ప్రచారం నడుస్తుంది. కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి ఇప్పటికే సేవా కార్యక్రమాల పేరిట కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. టికెట్ కోసం భారీ స్థాయిలో డబ్బులు ఖర్చు పెట్టి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి అధిష్టానం దృష్టిపడేలా చేశారని అందులో భాగంగానే అతనికి టికెట్ ఇచ్చారని స్థానిక ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.ఇరు పార్టీల అభ్యర్థులు కింది స్థాయి క్యాడర్‌కు లక్షలు ముట్ట చెపుతూ తమ పార్టీలోకి చేర్చుకుంటున్నారు. ఇక సీపీఐ(ఎం) నుంచి పోటీ చేసే జూలకంటి రంగారెడ్డి తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నానని, తాను చేసిన సేవలు గెలిపిస్తాయని ప్రజాబలం తనకే ఉందని ధీమాతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ ధన, ప్రజాబలం మధ్యనే పోటీ జరుగుతుంది.

ముమ్మరంగా ప్రచారాలు ..మాటలు తూటాలు

గెలుపు కోసం ఈ ముగ్గురు అభ్యర్థులు ముమ్మరంగా విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే నియోజవర్గాన్ని ఒకసారి చుట్టేశారు. రెండో దఫాలో నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నారు. ప్రతి గ్రామం ప్రతి వాడా ప్రతి తండా లలో ప్రచారం చేస్తూ ప్రజల ఆశీస్సుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరు తీసిపోని విధంగా ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఎక్కడికి వెళ్ళినా ఈ ముగ్గురు అభ్యర్థులకు ప్రజలు నిరాజనాలతో ఘన స్వాగతం పలుకుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ ముగ్గురు అభ్యర్థుల ప్రచారమే హోరెత్తిస్తుంది. ప్రచారంలో భాగంగా ఒకరిపై మరొకరు వ్యక్తిగత విమర్శలు కూడా చేసుకుంటున్నారు. ఎమ్మెల్యే పదవిని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూములు కాజేసి కోట్ల రూపాయలు సంపాదించాలని అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి విమర్శలు చేస్తున్నారు. అతని ఓడించి దౌర్జన్యాన్ని అరికట్టాలని జనాన్ని వేడుకుంటున్నారు. సామాజిక సేవ ముసుగులో రాజకీయం చేస్తూ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థి బరిలో నిలిచారని అతనిని నమ్మి ఓటేస్తే నియోజవర్గ అభివృద్ధి కుంటుపడుతుందని బీఆర్ఎస్ అభ్యర్థి ఘాటైన విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు కోట్లు ఖర్చుపెట్టి గెలిచి పదింతలు సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నారని వారి వల్ల నియోజకవర్గ అభివృద్ధి జరగదని సీపీఐ(ఎం) అభ్యర్థి ప్రజలకు వివరించి ప్రచారం చేస్తున్నారు. తన హయాంలోని అభివృద్ధి జరిగిందని దానిని తాను చేసినట్టు భాస్కర రావు గొప్పలు చెప్పుకుంటున్నాడని వివరిస్తున్నారు. సామాజిక సేవ ముసుగులో పల్నాడు రాజకీయం చేస్తున్నాడని కౌన్సిలర్‌గా గెలిచి వార్డ్ అభివృద్ధిని పట్టించుకోలేని నాయకుడు ఎమ్మెల్యేగా గెలిచి ఏం చేస్తాడని విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ ఇద్దరిలో ఎవరు గెలిచినా అసెంబ్లీలో చివరి బెంచ్ లో కూర్చుంటారని అదే తనను గెలిపిస్తే ముందు బెంచిలో కూర్చుని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని భరోసా ఇస్తున్నారు.

పాండవులు-కౌరవుల మధ్య జరుగుతున్న యుద్ధం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు పాండవులు కౌరవుల మధ్య జరుగుతున్న యుద్ధంలా ఉందని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం రాత్రి మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో శాసనసభ ఎన్నికల ప్రచా రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత వర్షంలో తనకు ఘన స్వాగతం పలికిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు. అమ్మనబోల్ మండల కేంద్రానికి ఏర్పాటు కి పల్లె పహడ్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కల్మకోలను శ్రీనివాస్ రెడ్డి కృషి వల్లనే నూతన మండల నోటిఫికేషన్ జారీ అయిందని, ఇక్కడ ఉన్న బీఆర్ఎస్ నాయకులు వల్ల కాదు అని పేర్కొన్నారు. ఈ గ్రామంలో రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు నిర్మాణం చేసుకుందాం. కేసీఆర్‌ను గద్దె దింపితేనే మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు. నవంబర్ 30 నాడు జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి ఈ గ్రామంలో మైజారిటి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉ శయ్య, ఆ గ్రామ ఎంపీటీసీ కొంపల్లి సైదులు, మాజీ సర్పంచ్లు పైల మధుసూదన్ రెడ్డి, యాదయ్య, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా క్రేన్ సహాయంతో గజమాలను వేసి వేముల వీరేశం ను సత్కరించారు. అదేవిధంగా తుమ్మలగూడెంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామసర్పంచ్ దాసరిరాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గం వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు సుధాగాని హరిశంకర్ గౌడ్ ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గొంగిడి మహేందర్ రెడ్డి, సుధా గాని హరి శంకర్ గౌడ్ లో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామం నుండి , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పార్వతి బిక్షపతి, ఎక్స్ ఫారెస్ట్ చైర్మన్ తుర్కపల్లి భార్గవి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ పాల సంఘం చైర్మెన్ మహేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను, మోటకొండూరు మండలం మాటూరు గ్రామం నుండిబీజేపీ మాటూరు గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల మాస సాయిలు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబాల శ్రీను గౌడ్, మోటకొండూరు ఆదర్శ మహిళా సంఘం మండల అధ్యక్షులు ఏ సునీత, బీసీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏ శిరీష, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ నుండి ఆటో యూనియన్ నాయకులు బోయ శ్రీను, చింతల శ్యామ్, దుబ్బాసి కృష్ణస్వామి, కూరాకుల వెంకటేష్, రాజోలు లింగం తదితరులు ఉన్నారు. బొమ్మలరామారం మల్యాల గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు ధరావత్ భాస్కర్, ధరావత్ చిన్న, ధరావత్ మహేందర్, గడ్డమీది హరీష్, తోపుల నరేష్ తదితరులు ఉన్నారు. రాజపేట మండలం నరసాపురం గ్రామం నుండి 50 మంది ,ఆలేరు మున్సిపాలిటీకి చెందిన వడ్డెర సంఘం నాయకులు 100 మంది. రాజపేట మండలం పాముకుంట గ్రామం నుండి 100 మంది బీఆర్ఎస్ లో చేరారు.

ముస్లిముల సంక్షేమానికి కృషి చేస్తా

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ముస్లింల సంక్షేమానికి సంక్షేమాన్ని కృషి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు మసీదుల వద్ద ముస్లిం సోదరులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని చెప్పారు రిజర్వేషన్ అమలు చేయడంతో పాటు మసీదులో పనిచేసే ఇమాములు, మౌజం లకు గౌరవ వేతనం ఇచ్చి గౌరవిస్తుందన్నారు. అన్ని గ్రామాలలో స్మశాన వాటిక కోసం సలాం కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. అదేవిధంగా ఆయన తనయుడు సిద్ధార్థ, అలుగుబెల్లి అమరాన్ రెడ్డి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్, వైస్ చైర్మన్



కురవిష్ణు, ముస్లిం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కుట్రలెన్నిచేసినా గెలిచేది బీఆర్ఎస్సే

- బీఆర్ఎస్ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి

ప్రతిపక్ష నాయకులు ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది మాత్రం బీఆర్ఎస్ పార్టీ అని మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాంపల్లి మండలంలోని గానుగుపల్లి, మహ్మదాపురం, గట్ల మల్లేపల్లి, తుమ్మలపల్లి, పకీర్ పురం, సుంకిశాల, ముష్టిపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వదించి పంపిండు అని ప్రజలందరూ తమను దీవించి గెలిపిస్తే మునుగోడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకుపోతానని అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మునుగోడు నియోజకవర్గంలో లక్ష్మణపురం, చెర్లగూడెం 20 టీఎంసీల గల ప్రాజెక్టులను రెండు వేల కోట్లతో పనులు జరుగుతున్నాయని అవి పూర్తి అయితే మునుగోడు నియోజకవర్గంలో పాటు పలు గ్రామాలకు సాగు తాగునీరు అందించడానికి ప్రభుత్వం నుండి కృషి చేస్తానన్నాడు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా

- రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదాద్రి మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా హేమెంధర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి శుక్రవారం, రాజీనామా చేశారు. ఆ లేఖను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లడుతూ స్థానిక ఎంఎల్ఏ ఓంటేత్తు పోకడ తో తాము అవమానాలకు గురయ్యామన్నారు.పార్టీలో తమకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.బిఆర్ ఎస్ రాజి నామా చేసిన ఆమే యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో నిర్వహిస్తున్న విజయభేరి సభలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న జయవీర్

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్ ప్రచారంలో దూసుకెళుతున్నారు. అడుగడుగునా ప్రజలు నిరాజనాలు పడుతున్నారు. ఏ గ్రామం వెళ్లినా మహిళలు మంగళహరతులు పడుతున్నారు. శుక్రవారం మండలంలోని చలకుర్తి, పెద్దవూర మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు భారీ ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే రాష్ట్రంలో ప్రజా సంక్షేమం అని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు.ఇందిరమ్మ పథకాలు రావాలంటే బీఆర్ఎస్ పాలన పోయి కాంగ్రెస్ పాలన రావాలన్నారు. అధికారం లోకి రాగానే ఆరు గ్యారేంటీలను అమలు చేసి తిరుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటిసి రామావత్ శంకర్ నాయక్, సర్పంచ్ తుమ్మల పల్లి లలిత వెంకట్ రెడ్డి, ఎంపీటిసి గోదాల నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, జిల్లా నాయకులు గడ్డం పల్లి వినయ్ రెడ్డి, వాసికర్ల వినయ్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిలారి మురళీకృష్ణ, పగడాల నాగరాజు, చల్ల హన్మంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో తుంగతుర్తి మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బండ మహేష్, పోలెపాక మురళి, స్వామి, లక్ష్మయ్య, భిక్షం, కొండగడుపుల ముత్తయ్య, సోమయ్య, నాగయ్య వారితో పాటు పలువురు నాయకులు, వెంపటి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గాదరి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు.



c m y k

మరొకసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలి

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-తుర్కపల్లి

మరొక్కసారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం మల్కాపూర్, పల్లె పహాడ్, రుస్తాపూర్, రాంపూర్ , ములకలపల్లి, గంగారం తండా, కిమియా తండా, తిరుమలపురం, మంచోడు మామిళ్ల గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేసిఆర్ ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయేంతవరకు ప్రతి ఒక్కరికి అవసరమయ్యే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. 30 వరకు జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి లక్ష్యంగా కేసీఆర్ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మెన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేం దర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నమస్వామి సత్య నారయణ, సోక్కుల మోహన్ రెడ్డి, నాంసాని సత్యనారాయణ, అమలా బాలకృష్ణ, ఇమ్మడి మల్లప్ప, రామోజీ నాయక్, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, సాగర్ల వాణి పరమేష్, వెన్నకూచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, రమావత్ మంజుల మహేందర్ నాయక్ వంగరి లావణ్య నారాయణ, మాజీ ఎంపీపీలు బో రెడ్డి రామిరెడ్డి, అబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల పక్షాన పోరాటం చేసేది ఎర్రజెండానే

• సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మునుగోడులో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో ధర్మోజిగూడెం గ్రామంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డితో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతులు మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడింది కమ్యూనిస్టు లేనని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టం తెచ్చింది కమ్యూనిస్టులేనని అన్నారు. దేశ చరిత్రలో రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకొనేలా పెద్దఎత్తున పోరాటాలు చేసి ప్రధాని మోడీ మెడలు వంచిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు.మునుగోడు నియోజకవర్గంలో సాగు, తాగునీటికోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనన్నారు.మతం,కులం పేరుతో దాడులు దౌర్జన్యాలు చేస్తూ పదేండ్లుగా హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన బీజేపీ, బీఆర్ఎస్, అవకాశవాద కాంగ్రెస్ పార్టీ లను ఓడించాల న్నారు.పూటకో పార్టీ మారుతూ రోజుకో కండువాలు వేసుకొని ఓట్లు అడుగుతున్న కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ అభ్యర్థులకు తగిన బుద్ధిచెప్పాలన్నారు. ప్రజల్లో ఉంటూ ప్రజా పోరాటాలు



నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్,రాష్ట్ర నాయకులు రఘుపాల్,డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్,జిల్లా కమిటీ సభ్యుల్ను బూరుగు కృష్ణారెడ్డి,ఎండి పాషా, బండారు నర్సింహా మండల నాయకులు బొజ్జ బాలయ్య,బోయ యాదయ్య,చీర్క సంజీవ రెడ్డి, అలివేలు,మీసాల శీను,కాసం వెంకటేష్,పురుషోత్తం, మహేష్,శ్రీనివాస్ రెడ్డి,నాగ రాజురెడ్డి,మాదార్, ఎల్లయ్య పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది

• ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శుక్రవారం నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లిలో, చింతకుంట్ల, బూర్గులతండా, సోమారం, కల్లూరు, పెంచికల్‌దిన్న తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలు ఆలోచించి కల్వకుంట్ల ఫ్యామిలీని మరొకసారి గద్దె ఎక్కకుండా చేయాలని కోరారు.2014లో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ ఒక దుర్మార్గున్ని కుటుంబం చేతిలో పడి ఎంతో నష్టపోయిందన్నారు.అక్రమార్జన, అవినీతి, భూకబ్జాలు ఎక్కువ అయ్యాయని, దానివల్ల ఒక్క కల్వకుంట్ల కుటుంబమే బాగుపడిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ 70 నుంచి 85 సీట్లు మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఇంతవరకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒకఇళ్లు కూడా కట్టలేదన్నారు.కాళేశ్వరం బ్యారేజీలో లంచాలు తీసుకొని కక్కుర్తికి పోయి ఇప్పుడు బ్యారేజీని కుంగిపోయేలా చేశారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, ధనుంజయ నాయుడు, ఇంజమూరి వెంకటయ్య,జెడ్పీటీసీ రాపోలు నరసయ్య, కాంగ్రెస్ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించా

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న గిరిజన తండాలపై ప్రత్యేక దృష్టి సారించి గిరిజన తండాలను అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రంపోడు భూ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ఇస్లావత్ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ గిరిజనుల కోసం చేసిన కృషికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 40 తండాలను గ్రామపంచాయతీలుగా చేసి వాటిని అభివృద్ధి చేశానన్నారు. ఆయా గ్రామాలలో లింకు రోడ్లు ఇంటర్నల్ రోడ్లు త్రాగునీరు వాటర్ ట్యాంకులు డ్రైనేజీలు నూతన పాఠశాల భవనాలు ఏర్పాటుచేసి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు అదేవిధంగా గిరిజన సంక్షేమ కొరకు రూ.3.50కోట్లతో బంజారా భవన్ నిర్మించామని, మేళ్లచెరువు మండలం కేంద్రంలో గిరిజన గురుకుల పాఠశాల, మఠంపల్లి మండల కేంద్రంలో గిరిజన భవనం నిర్మాణం కొరకు సుమారు రూ.1.30 లక్ష లో మంజూరు చేశారన్నారు.రోడ్ల మరమ్మతులకు రూ.35 కోట్లు మంజూరు చేయించాయన్నారు. గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసిన తనకు రెండోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ 50 ఏండ్ల పాలనలో అభివృద్ధి శూన్యం

• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాదరూరల్



కాంగ్రెస్ 50 ఏండ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని వివిధ వార్డులలో ప్రచారం నిర్వహించి ఆయన మాట్లాడారు.సీఎం కేసీఆర్ మనసున్న మహారాజు అన్నారు.పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలుచేస్తున్నారని చెప్పారు.ఆసరా పెన్షన్లను పెంచుతున్నారని, వికలాంగులకు ఇచ్చే పెన్షన్లు, రైతుబంధు కింద ఇచ్చే నిధులు పెంచాతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారన్నారు. అదేవిధంగా 400 రూపాయలకే గ్యాస్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పేద కుటుంబాల పిల్లలకు కల్యాణలక్ష్మి, షాదీముభారక్ అమలు చేశామన్నారు.కాంగ్రెస్ ఒక్కసారి అవకాశం కోసం, అధికారం కోసం ఆపద మొక్కులు మొక్కుతోందన్నారు.కారుగుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, వైస్‌చైర్మెన్ వెంపటి పద్మా మధుసూదన్, టౌన్ పట్టా అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ఇన్‌చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

• సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ అన్నారు.శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరి సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) పోరాటాలు సాగిస్తుందన్నారు. పార్టీ చేపట్టిన పోరాటాల ఫలితంగా అనేక సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. కార్మిక, కర్షక ,ఉద్యోగ తదితర అన్ని రంగాల్లో కూడా పార్టీ వారి హక్కుల కోసం ఎనలేని కృషి చేసిందన్నారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న తనను ఎమ్మెల్యేగా గెలిపించినట్టయితే అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై గళం వినిపించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.గతంలో వామపక్ష శాసనసభ్యులు ఉన్న సమయంలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, సైదమ్మ, రజిత, నర్సింహారావు,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, కౌన్సిలర్ త్రివేణి , ఇందిరాల లక్ష్మి,యోనా, లింగమ్మ ,అన్నపూర్ణ,నాగమణి,రేపాకుల మురళి, వీరస్వామి, వీరయ్య ,సాంబయ్య, పర్వతాలు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



దండం పెడతా ఈ ఒక్కసారి గెలిపించండి

• బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



రెండు సార్లు భువనగిరి నియోజకవర్గ ఎంఎల్ఏ గా గెలిపించిన ఓటర్లు ముడవసారి కూడా గెలిపించాలని దండం పెడతా అంటూ ఓటర్ల ను భువనగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలం లో ఎర్రబెల్లితండా, అన్నంపట్ల, గూడూరు, జైనపల్లి, గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ సారద్యంలో నే సస్యశ్యామలం అయిందని అన్నారు. మారమూల ప్రాంత ప్రజలకు గిరిజన తండా లకు మిషన్ భగీరథ నీటిని అందించిన ఘణత కేసీఆర్ అని అన్నారు. భువనగిరి నియెజకవర్గం హైదరాబాద్ ప్రాంత పరిదిలో ఉనందున ఎచ్ఎండిఏ నిధులతో మరీంత ఆభివృధీ చేసుకునేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిపి యర్కల సుదాకర్ గౌడ్ జెడ్పీటీసీ గోలి ప్రణిత పింగళ్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీ నివాస్ రెడ్డి మండల రైతు విభాగం చైర్మన్ బొక్క జైపాల్ రెడ్డి ఆయ గ్రామల సర్పంచ్‌లు , ఎంపీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

సానుభూతా.. సంక్షేమ పథకాలా ?

భువనగిరిలో ఓటర్ల నాడిని పసిగట్టని అభ్యర్థులు
ఇద్దరు అభ్యర్థులూ బలమైన వారే

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక భువనగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ రెండు పర్యాయాలు పైళ్ల శేఖర్ రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేటికీ నెరవేరని పరిస్థితి. కేసీఆర్ 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదు. రైతు రుణమాఫీ ,దళితులకు మూడెకరాలు భూమి, ఉద్యోగాలు లేక నిరుద్యోగులకు రూ.3016 నిరుద్యోగ భృతి సమస్య వెంటాడుతూనే ఉంది.

ఆత్మకూరు(ఎం) మండలం నాంచారి పేట గ్రామానికి చెందిన పైళ్ల శేఖర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గంలో పైళ్ల ఫౌండేషన్ ద్వారా అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రతి పేదవారికీ తానున్నాని భరోసాను కల్పించి వారికి ఆర్థిక సాయం అందిస్తూ గ్రామాల్లో వాటర్ ఫిల్టర్లు, వాటర్ క్యాన్లు అందించి మంచినీళ్ల దాహం తీర్చారు. ఈ ప్రాంత ప్రజలకు మంచి సేవ చేయాలని సంకల్పంతో రాజకీయ ప్రస్థానంలోకి వచ్చారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీలో చేరి ఆలేరు టికెట్ ఆశించినప్పటికీ 2014, 2018 ఎన్నికలలో భువనగిరి టికెట్ కేసీఆర్ ఇవ్వడంతో భువనగిరి నియోజకవర్గం ప్రజలు శేఖర్ రెడ్డిని గెలిపించారు. శేఖర్ రెడ్డి మంచి మనస్తత్వం కలిగిన పేద ప్రజలకు ఆదుకునే స్వభావం ఉన్న వ్యక్తి. ప్రతి ఒక్కరికి సహాయం అందింది భువనగిరి నియోజకవర్గాన్ని కూడా శాయశక్తులుగా అభివృద్ధి చేశారు.

హస్తం గూటికి పెరుగుతున్న వలసలు

ఇది ఇలా ఉండగా కేసీఆర్ పాలనపై విరక్తి చెంది మెజార్టీ ప్రజలు మార్పు కోరుకుంటున్నట్టుగా తాజా సర్వేలు చెబుతున్నాయి. మరి కొద్ది రోజుల్లో కారు దిగి హస్తం గూటికి చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. రెండుసార్లు శేఖర్ రెడ్డికి ఇచ్చారు కాబట్టి ఈ ఒక్క ఛాన్స్ తనకు ఇవ్వాలని, తాను ఈ ప్రాంత వారిని మీ సమస్యలపై అవగాహన ఉన్న వాడిని ఒక్కసారి ఎమ్మెల్యేగా చాన్స్ ఇవ్వాలని ప్రజలను కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ విజ్ఞప్తిచేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి నుండి రెండుసార్లు పైళ్ల శేఖర్ రెడ్డికి అవకాశమిచ్చారు. 2018లో జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలు అయినప్పటికీ ప్రజాసేవలో ఉంటూ పేద ప్రజల పక్షాన ప్రజాసేవ చేస్తున్నారు. ఆర్థిక సాయం చేస్తూ, వాటర్ ఫిల్టర్లు అందజేశారు. రైతులకు జరుగుతున్న అన్యాయంపై దీక్షలు ధర్నాలు ప్రభుత్వాలపై ఆందోళన కార్యక్రమాలు ఇప్పటికే ఇరు పార్టీలు గ్రామాలలో తిరుగుతూ తమ విజయంపై భరోసాగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీలో ఉన్న కుమ్మ అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గం ప్రజలపై నమ్మకంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో విరుపార్టీల మధ్య హోరాహోరిగా పోరు జరుగుతుంది. ఆత్మవిశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు తనను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని అనిల్ కుమార్ రెడ్డి విశ్వాసిస్తున్నారు. తనను గెలిపిస్తే భువనగిరి ఆత్మగౌరవాణి చాటుతారని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలు నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ పోచంపల్లి మండలానికి చెందిన మాజీ ఎంపీపీ బడుగు దానయ్య, కొమురెల్లి ,నరసింహారెడ్డి ,ముత్యాల బాల్రెడ్డి తోపాటు పలువురు బీఆర్ఎస్ పార్టీని రాజీనామా చేసి అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. భువనగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి, బీజేపీగూడూరు నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి బలమైన నాయకులు కావడంతో ధన బలం, ప్రజాబలం కలిగిన వారు ప్రజలు ఎటు డబ్బులు ఇస్తే అటు ప్రచారాలకు వెళుతున్న పరిస్థితి. ఓటర్లు ఎటు వేస్తారో తెలయని పరిస్థితి నెలకొంది. విజయం ఎవర్ని వరిస్తుందో వేచిచూడాల్సిందే.

పైళ్ల సతీమణి వనిత ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-వలిగొండరూరల్

వచ్చే ఎన్నికల్లో భువనగిరి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆయన సతీమణి పైళ్ల వనిత అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్లరేపాక, కంచన పల్లి గ్రామాలలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. వీటితో పాటు శేఖర్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వఛే ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు అత్యధిక ఓట్లు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ల రేపాక సర్పంచ్ రేపాక అరుంధతి, సందీప్ రెడ్డి, మాద శంకర్, సూర్యనారాయణ, మల్లికార్జున్, శ్రీనివాస్ రెడ్డి, దేగల పాండు, పెద్దిటి సత్తిరెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, ఎంపాల ఝాన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సునీత గెలుపుకోసం తనయ హర్షిత ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం తనయ, గొంగిడి హర్షిత రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మెని పోస్టు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోరెడ్డి. శ్రీనివాస్, సీసా. మహేశ్వరి, మొరిగాడి. సుజాత , నిలపల్లి. కవిత, జూకంటి. ఉప్పలయ్య, దయ్యాల. సంపత్, ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ ,మహిళలు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్

రాజకీయ పదవులతో సంబంధం లేకుండా నిరంతరం



ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని చౌటుప్పల్ మున్సిపల్ సీపీఐ(ఎం) ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్ కోరారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మునుగోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దోనూరి నర్సిరెడ్డి పేద ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కూలీలు సమస్యల పరిష్కారం కోసం 40 ఏళ్లుగా పోరాటాలు నిర్వహిస్తున్నాడని తెలిపారు. పేదలకు అండ ఎర్రజెండా అన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి నర్సిరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మున్సిపల్ కార్యదర్శి ఎమ్‌డి.ఖయ్యూమ్, నాయకులు డొంకల యాదగిరి, వెల్తూరి జంగయ్య, ఎమ్‌డి.ఖాసీమ్, సాతిరి మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి రోడ్ షోను జయప్రదం చేయండి

.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి



నవతెలంగాణ-రామన్నపేట

యాదాద్రిభువనగిరి జిల్లాలో సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థుల గెలుపును కాంక్షాస్తూ ఈ నెల 26న భువనగిరిలో నిర్వహించే సిపిఐ(ఎం) పార్టీ అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి రోడ్ షోకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భువనగిరి, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. కార్మిక, కూలీ పోరాటాల నాయకులను పార్టీ అభ్యర్థులుగా నిలబెట్టిందని వారిని గెలిపిస్తే శాసనసభలో పేదల పక్షాన మాట్లాడతారని ఆయన తెలిపారు. డబ్బు రాజకీయాలను ఓటు ఆయుధంతో ప్రజలు తరిమికొట్టాలన్నారు. భువనగిరిలో నిర్వహించే సిపియం రోడ్ షోకు గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, గాదె నరేందర్ పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ పాలనలోనే కరెంట్ కష్టాలు తీరాయి'

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే కరెంట్ కష్టాలు తిరినయి, నాణ్యమైన కరెంట్ అందుతుంది అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం, మండలంలోని వంగపల్లి, చోల్లేరు, మల్రిగుడ, కాచారం, ధర్మారెడ్డి గూడెం, కంటంగూడెం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తరుపున గొంగిడి మహేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ కష్టాలు తీరాయని, ఇంటిటికి నల్ల వేసి మిషన్ భగీరథ పథకంతో గ్రామాలలో మంచినీళ్ల కష్టాలు తీరాయన్నారు. సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుధగాని హరిశంకర్ గౌడ్ మాట్లాడతూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలిస్తే మంత్రి పదవి వస్తది, నియోజకవర్గంను మరింత అభవృద్ధి చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకురి అనురాధ బీరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య, సర్పంచ్ తొటకురి బీరయ్య, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కవిడే మహేందర్, ఆలేరు యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గార్లపాటి మహేందర్, ఆలేరు యువజన విభాగం సెక్రటరీ జనరల్ బీబీనగరం లక్ష్మయ్య, కాచారం గ్రామ శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్, సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, ఆరే స్వరూప మల్లేష్ గౌడ్, కట్ట విశ్వేశ్వర్ రెడ్డి, మొగిలిపాక రమేష్, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

'బీసీ కులాల ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతాడు'



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

బీర్ల ఐలయ్య బీసీ కులాల ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతాడని బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల బీసీ సెల్ అధ్యక్షుడు కవిడే మహేందర్ శుక్రవారం, బాహు పేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులాల అభివృద్ధి నేతలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిక్షమయ్యగౌడ్, దళిత ముద్దు బిడ్డ కుడుదుల నాగేష్ లను కూడా తిట్టడం సరికాదన్నారు. బీర్ల ఐలయ్యకు ఓటేస్తే ఏ కులానైనా లెక్కపెట్టకుండా తిడుతాడు కాబట్టి కాంగ్రెకు ఓటేయొద్దని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సర్పంచి పద్మా నరసయ్య కుమారుడు క్రాంతి కుమార్, బీఆర్ఎస్ బాహుపేట ఉపసర్పంచ్ బాబు, అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ బి ఆర్ఎస్ నాయకులు సత్తిబాబు యూత్ అధ్యక్షుడు కుండే శ్రీకాంత్ యూత్ కాన్స్టిట్యూషన్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ 33 జిల్లాల క్రిస్టియన్ మైనార్టీ సెక్రటరీ పులేపాక విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం యాదయ్య కొండే శ్రీశైలం గౌడ సంఘం నాయకుడు పంజాల సురేష్ యూత్ కన్వీనర్ కుండె శ్రవణ్ నాయకులు ఆసర్ల ప్రదీప్ యాశేస్ గూడెం బిఆర్ఎస్ అధ్యక్షుడు ముజీబ్ ఎండి జాంగిర్‌పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని తెలియజేస్తూ, శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన ఎ.రఘుపాల్ రెడ్డి, దూడల. బాగయ్య లు, డిసిసిబి చైర్మన్ గొంగిడి. మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్, దొంతిరి. సోమిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్, ఆరే. మల్లేశం,నాయకులు వెంకటరాంరెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ రీజియన్

శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలంలోని మోదిని గూడెం వార్డు సభ్యులు వలిశెట్టి రవీందర్, పట్టణంలోని 13, 16 వార్డ్ అధ్యక్షులు ఎర్ర బాలరాజు, పగ్గిళ్ళ వెంకన్న, ఎల్లప్ప రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ నాయకులు బాచుపల్లి గంగాధర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

FORM C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **ILAIAH BEERLA**
H.No:1-58(Old H.No.1-76/2 and 1-64/1),
Saidapur Village, Yadagirigutta Mandal,
Dist. Yadadri-Bhongir, Telangana, 508115

Name of the Political Party: **Indian National Congress Party**

Name of The Election : LEGISLATIVE ASSEMBLY

Name of the Constituency: 97- **ALAIR**

Pending Criminal Cases

	Particulars	Serial No. of Cases				
		1	2	3	4	5
(a)	FIR No. With name and address of Police Station concerned	209/2020 Yadagirigutta Police Station	326/2020 Yadagirigutta Police Station	22/2023 Yadagirigutta Police Station	58/2021 Thurkapally Police Station	182/2021 Bhongir Town Police Station
(b)	Case No. with Name of the Court	CC No. 72/21 ALER Junior Civil Judge	CC No. 121/2021 ALER Junior Civil Judge	CC No. 206/2023 ALER Junior Civil Judge	CC No. 743/2021 BHONGIR Junior Civil Judge	CC No. 578/2021 Hon'ble IInd Class Magistrate Court
(c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section of IPC, etc.)	u/s 447, 427, 504, 506 IPC	u/s 447, 427 r/w 34 IPC	u/s 341, 186, 143 r/w 149 IPC	u/s 341, 188, 269 r/w 34 IPC sec 51(b) of DM act	u/s 341, 290 IPC
(d)	Brief description of offence	Land Dispute	Land Dispute	PT	PT	Public Nuisance
(e)	Whether charges have been framed (mention YES or NO)	Case was compromised in Lok adalath on 09/07/2021	Case was Charged on 10/01/2021	Case was Charged on 27/03/2023	Case was Charged on 09/08/2021	The case acquitted on 10.04.2023 before Honourable II class magistrate court Bhongir.
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	NA	10/01/2021	27/03/2023	09/08/2021	NA
(g)	Whether any Appeal Application for revision has been filed against the proceedings (Mention YES or NO) or NO	NO	NO	NO	NO	NO

In the case of election to council of States or election to Legislative council by MLAs/mention the election concerned in place of name of constituency.

తెలంగాణలో బీఆర్ఎస్‌ను బొంద పెట్టడం ఖాయం

మొదటిపేజీ తరువాయి...

ఐదు ఉద్యోగాలు తెచ్చుకున్నాడని విమర్శించారు.గొల్ల కురుమ బిడ్డ అయిన బీర్ల ఐలయ్యను 50 వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఆలేరులో గొంగిడి సునీతమ్మకు ఒక్క ఓటేస్తే ఆయన భర్త బోనస్ గా మారి గుట్ట చుట్టూ భూములు కబ్జా చేస్తున్నాడని విమర్శించారు.ఈనెల 30 వరకు కాంగ్రెస్ కార్యకర్తలు గుత్తలు పట్టుకొని టిఆర్ఎస్ కార్యకర్తలను చర్యలను తిప్పి కొట్టాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం ద్వారా 2500కల్యాణ లక్ష్మి ద్వారా లక్ష రూపాయలు తో పాటు తులం బంగారం కూడా ఇస్తామన్నారు.ఈ సమావేశంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ,ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య డిసిసి అధ్యక్షులు సంజీవరెడ్డి ,కాంగ్రెస్ నాయకులు బండ్రు శోభారాణి భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ,బీఆర్ఎస్ కాంగ్రెస్‌లను ఓడించండి

మొదటిపేజీ తరువాయి...

తెలిపారు . ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, బొల్లు యాదగిరి ,రాచకొండ రాములమ్మ ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్ ,మెరుగు వెంకటేశం, కల్యాకరి రామచందర్ సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ సిపిఎం మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, నాయకులు వెల్మకన్నె బాలరాజు పలసం స్వామి, రాధారపు మల్లేశం తుమ్మల నర్సిరెడ్డి, దొడ్డి బిక్షపతి, సల్ల ఐలయ్య ,కొమ్ము స్వామి, వేముల లక్ష్మయ్య, ధ్యానబోయిన యాదగిరి, పిట్టల అంజయ్య, మంగ బాలయ్య,పోలేపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం స్వయంగా ఏడవ తరగతి విద్యార్థులకు పాఠాన్ని బోధించి బోర్డుపై ఇంగ్లీషు పదాలకు అర్థాలను స్పెల్లింగులను స్వయంగా బోర్డుపై రాసి అడిగారు.విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ ఒక టీచర్ గా వారికి ఇంగ్లీషు పదాల అమరికను వివరించారు.ఉపాధ్యాయులు ఇంగ్లీషు ,సైన్సు,మ్యాథ్స్ సబ్జెక్టులను విద్యార్థులకు చెప్పినప్పుడు సబ్జెక్టుపై పూర్తి అవగాహన వచ్చేలా గుణాత్మకంగా బోధించాలని తెలిపారు. క్లాస్ టీచర్ ఎండి సాలేహభేగంను బోధనావిధానాన్ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.పోలింగ్‌కేంద్రాలలో నీటి సౌకర్యం, విద్యుత్ వంటి మౌలిక వసతులను తప్పకుండా కల్పించాలని తెలిపారు.ఓటర్లకు అసౌకర్యం కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీటీ శ్రీధర్‌నాయక్, ఎన్నికల అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోరాట వారసులను గెలిపించండి



- **సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**

నవతెలంగాణ- చిట్యాల టౌన్

పోరాటాల వారసత్వం కలిగిన కమ్యూనిస్టు బిడ్డ బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలని, చట్టసభల్లో సామాన్యుడు గొంతు వినిపించేలా ప్రజలు ఓట్లు వేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపెల్లి సీతారాములు విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రచార సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి రైతు సంఘం, కూలి సంఘం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేసే సీపీఐ(ఎం) నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొజ్జ చిన్న వెంకులును ప్రజలు గెలిపించాలని కోరారు. సర్పంచిగా, సింగిల్ విండో చైర్మన్‌గా ప్రజా ప్రతినిధిగా పనిచేసిన వెంకులుకు పేదల కష్టాలు తెలుసని అన్నారు. నిత్యం ప్రజల కోసం పనిచేసిన అమరజీవి నర్రా రాఘవరెడ్డి నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకే కాకుండా యావత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని, ఎర్రజెండా బిడ్డల్ని ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కోరారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ సాగునీటి, తాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం పేద ప్రజల ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం నిరంతరం పోరాడే చిన్న వెంకులును అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ ధర్మారెడ్డి పల్లి, పిలాయి పల్లి కాలువల పూర్తి చేయని అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అరూరి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సభల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, జిట్ట సరోజ, మండల నాయకులు మెట్టు నరసింహ, శీలా రాజయ్య,కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా,మెట్టు పరమేష్, నెలికంటి నరసింహ, పంది నరేష్, కోనేటి రాములు, జోగు లక్ష్మయ్య, దేశబోయిన స్వరూప, ఆరూరి శంభయ్య, లింగస్వామి, నాతి కిరణ్, అరూరి నర్సింహా, సరస్వతి, సాయి ప్రసాద్, గణేష్, లోడె విష్ణుమూర్తి, బుచ్చిరెడ్డి, ఇద్దయ్య, యాదయ్య పాల్గొన్నారు.

న్యాయవాదుల మద్దతు కోరిన కుంభం



నవతెలంగాణ- భువనగిరి

భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి బార్ అసోసియేషన్ సభ్యుల మద్దతు కోసంశుక్రవారం వారితో సమావేశమై మాట్లాడారు. ఈ ఎన్నికల్లో న్యాయవాదులంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.న్యాయవాదులకు సంబంధించిన మ్యానిఫెస్టోని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగేళ్లపల్లి రవికుమార్,మాజీ బార్ అధ్యక్షులు గోదా వెంకటేష్ గాడ్ విద్య సాగర్. రాజశేఖర్ రెడ్డి. వాసీమ్ పాల్గొన్నారు.

కుంభంకు మద్దతు తెలిపిన టీడీపీ నేతలు

భువనగిరిరూరల్ : కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి టీడీనీ భువనగిరి పార్లమెంటు అధ్యక్షులు కుందారపు కృష్ణాచారి, నాయకులు వారి సంపూర్ణ మద్దతునుప్రకటించారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో టిడిపి నాయకులు సమావేశమై మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి టీడీపీ నాయకులంతా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ తంగల్లపల్లి రవికుమార్ గారు,టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ బచ్చు శ్రీనివాస్ గారు, మండల ప్రెసిడెంట్ ఎర్రబోయిన రమేష్ యాదవ్, బీసీ సెల్ సెక్రటరీ దూసరి చంద్రశేఖర్, ఆరెపల్లి రాము, రేగు బీరప్ప, మాటూరి శ్రీను, ఎనబోయిన కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



అందరివాడిగా ఆదరించండి

- **సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి**



నవతెలంగాణ-మిర్యాలగూడ

నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంగా పనిచేస్తున్నానని అందరివాడిగా తనని గుర్తించి ఆదరించి అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని విద్యానగర్, సుందర్ నగర్ బాపూజి నగర్, ముత్తి రెడ్డి కుంట, రెడ్డి కాలనీ, వినోభ నగర్ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పేద ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నానని ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. తన హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఇప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థి తాను అభివృద్ధి చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నాడని ఆరోపించారు. సేవ ముసుగులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రజలను మోసం చేసినందుకు చూస్తున్నాడన్నారు. ధన బలం ముందు ప్రజాబలం గెలుస్తుందని చెప్పారు తన గెలుపును ఎవరు ఆపలేరని వ్యక్తం చేశారు. ప్రజలు ఆలోచించి ఓటు వేసి అధిక మెజారితో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తానని ప్రభుత్వ మెడలు వంచి నియోజవర్గ అభివృద్ధి కోసం పాటుపడతారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) 1 టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు,మంగా రెడ్డి, పరశురాములు వరలక్ష్మి పాపారావు, వెంకటరమణారెడ్డి,పాషా తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి హయాంలో బెదిరింపులు, వసూళ్లు లేవు

- **మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక**

నవతెలంగాణ-సూర్యాపేట

2014 కు ముందు సూర్యాపేటలో రాజ్యమేలిన రౌడీరాజ్యాన్ని అంతం చేసిన ఘనత బీఆర్ఎస్ అభ్యర్థి జగదీశ్‌రెడ్డిదేనని మహిళా చిరు వ్యాపారులు పేర్కొన్నారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో నవ్య టాకీస్ ప్రాంతాల్లో డబ్బా కోట్లపై చిరు వ్యాపారాలు చేసుకుంటున్న మహిళలు శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మంత్రిని కలిసి ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళ్లీ ఆయన గెలిస్తేనే తమ లాంటి చిరు వ్యాపారులకు భవిష్యత్తు ఉంటుందన్నారు.2014 తర్వాత ప్రశాంత వాతావరణంలో వ్యాపారం చేసుకుంటున్నామని తెలిపారు.అనంతరం మంత్రి సమక్షంలో వందకు మందికి





పైగా మహిళా చిరు వ్యాపారులు బీఆర్ఎస్‌లో చేశారు.గులాబీ కండువా కప్పి మంత్రి వారిని ఆహ్వానించారు.సోమగాని వేణు ఆధ్వర్యంలో చేరిన వారిలో రేణుక, నాగమణి, మంగమ్మ, శశిరేఖతో పాటు వందమంది మహిళా చిరు వ్యాపారులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లోచేరిన 43వ వార్డు కౌన్సిలర్ నామా అరుణప్రవీణ్

43 వ వార్డు కౌన్సిలర్ నామా అరుణప్రవీణ్ మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా మంత్రి నామఅరుణ, నామ సైదులు ఆమె కుటుంబసభ్యులకు గులాబీ కండువా కప్పి స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అధైర్యపడొద్దని అండగా తాను ఉంటానని హామీ ఇచ్చారు.



అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్**

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గం ఎన్ని రకాల అభివృద్ధి చెందిందో చూసి తనను ఆశీర్వదించాలి.తనను మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని వెలుగుపల్లి, కేశవాపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయనకు మహిళలు, ప్రజలు కోలాటాలు, డబ్బులు, మంగళహారతులు, గజమాలతో బొట్టు పెట్టి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లలో ప్రతిపక్షాలు ఎవరు కూడా ప్రజల కష్టసుఖాల్లో పాల్గొనలేదన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడని వారు ఎన్నికలు వస్తున్న దృష్ట్యా మోసపు మాటలతో ముందుకొస్తున్నారని తెలిపారు.వారిని నమ్మి మోసపోయి గోస పడొద్దన్నారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు సీసీరోడ్లు,హరితహారం. ఎస్సీ బీసీ కమ్యూనిటీ హాళ్లను,శ్మశానవాటికలను నిర్మించామన్నారు.తనను ఆశీర్వదించి మూడోసారి గెలిపిస్తే ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండలఅధ్యక్షుడు తాటికొండ సీతయ్య,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు..

పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలి

- **జిల్లా ఎన్నికల అధికారిహనుమంతు కే జెండగే**

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి వెన్నెల కాలేజీలో ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్స్ ద్వారా రెండు విడతల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకున్నట్టు చెప్పారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు చేయవలసిన విధులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణపై సరైన అవగాహన ఉండాలని, . పోలింగ్ రోజు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించిన అనంతరం క్లియర్ చేసి ఈవిఎం యంత్రాలకు సీల్ వేసి పోలింగుకు సిద్ధం కావాలని, పోలింగ్ అధికారుల సమన్వయ భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణలో నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఒక అభ్యర్థికి ఒక ఏజెంటును మాత్రమే అనుమతించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమమళి ననుసరించి పోలింగ్ కేంద్రంలో వంద మీటర్ల లోపు ఎలాంటి ప్రచారాలు, ప్రచార సామాగ్రి వినియోగించకుండా చూసుకోవాలన్నారు. ఓటింగ్ పూర్తి అయిన తరువాత ఏజెంట్ల సమక్షంలో సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల మెటిరియల్ ను రిసెప్షన్ సెంటర్లో తిరిగి చెక్ లిస్ట్ ప్రకారం అప్పగించాలని తెలిపారు.

ప్రజా పోరాటాల రథసారథి మట్టిపల్లి సైదులును గెలిపించండి

- **మతోన్మాద బీజేపీ ఓడించాలి**
- **అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్**

నవతెలంగాణ-కోదాడరూరల్

వ్యవసాయ కార్మిక ఉద్యమ నేత, ప్రజా ఉద్యమకారుడు,సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులును గెలిపించి అసెంబ్లీకి పంపించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు.శుక్రవారం నడిగూడెం మండలపరిధిలోని నడిగూడెం,రామాపురం, తెల్లబెల్లి, ఏకేపేట, రత్నవరం, వల్లపురం గ్రామాలలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు.మతోన్మాద బీజేపీని ఓడించాలని,ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రజల వెన్నంటి ఉండే సీపీఐ(ఎం) అభ్యర్థి మట్టిపల్లి సైదులుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. కమ్యూనిస్టులకు ఓట్లు లేవు గెలవరని అన్న వారికి ఎర్ర జెండా సత్తా ఏమిటో చూపించాలని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించడం కోసం బీఆర్ఎస్‌తో జతకట్టామన్నారు. నియోజకవర్గంలో సాగు,తాగునీటి కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనన్నారు.సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూఅసెంబ్లీలో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. ప్రశ్నించే గొంతులు అసెంబ్లీలో ఉండాల్సిన



అవసరం ఎంతైనా ఉందన్నారు. కమ్యూనిస్టులు గెలిస్తే అసెంబ్లీలో కార్మికుల, కర్షకుల,బడుగు, బలహీన వర్గాల, దళిత గిరిజన మైనార్టీ ప్రజల సమస్యలపై గలం మెత్తుతారన్నారు.అవకాశ వాద విధానాలకు పాల్పడుతున్న పార్టీలను ఓడించి నిరంతరం ప్రజా సమస్య పరిష్కారం కోసం పోరాడుతున్న తనకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులుదేవరం వెంకటరెడ్డి, మద్దెల జ్యోతి,మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, బచ్చలకూర స్వరాజ్యం, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు నారసాని వెంకటేశ్వర్లు, ఆరె రామకృష్ణారెడ్డి, షేక్ సైదా, హుస్సేన్, మండల కమిటీ సభ్యులు బీరవెల్లి సుధాకర్‌రెడ్డి కోరుట్ల శ్రీను, షేక్ సైదా హుస్సేన్,డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుకాసాని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గంగాదేవి గుడి నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని చల్మడ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న గంగాదేవి గుడి నిర్మాణపనులకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి శుక్రవారం భూమి పూజచేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కులాలకు అతీతంగా భక్తి భావం పెరిగినప్పుడు ప్రజలలో స్నేహ భావం పెరుగుతుందని అన్నారు. గ్రామంలో గ్రామదేవతల ఆశీర్వాదంతో గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాతరాజు సత్తయ్య, కొంక శంకర్, కొంక చంద్రయ్య, పగిళ్ల శ్రీరాములు, కర్నాటి రామకృష్ణ, యాదవ సంఘం సభ్యులు నెల్లికంటి రాఘవేంద్ర, గుండెబోయిన వెంకటయ్య, నరసింహ, పరమేశ్, యాంపల్ల మహేష్, గుండెబోయిన సైదులు, నెలికంటి యాదయ్య, యాదయ్య ఉన్నారు.

రాజగోపాల్ రెడ్డివి తప్పుడు ప్రచారాలు

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి

ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నాయకులపై మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి తన ప్రచారంలో..కుంభం కృష్ణారెడ్డి త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయంటూ తనపై తప్పుడు ప్రచారం చేయడం తగదని అన్నారు. తనకు బీఆర్ఎస్ పార్టీని వీడే ఆలోచనే లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ రాజగోపాల్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, అయోమయానికి గురి కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది నక్క రవీందర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్, జిల్లా నాయకులు ఇట్టం వెంకటరెడ్డి, ఏడుదొడ్ల, ప్రభాకర్ రెడ్డి, నాంపల్లి పట్టణ అధ్యక్షులు నాంపల్లి సత్తయ్య, కర్నే.యాదయ్య, రాగి ఫణి శ్రవణ్ కుమార్, కామిశెట్టి యాదయ్య, గుండెబోయిన సత్తయ్య, పంగ కొండయ్య, ఎదుల్ల యాదగిరి, గాదేపాక వెలాద్రి, కర్నాటి మహాత్మ, దోటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వ్యతిరేక పవనాలు

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య

నవతెలంగాణ-చండూరు

రాష్టంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలో బిఆర్ఎస్ ప్రభుత్వంకి వ్యతిరేక పవనాలు విస్తున్నాయని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 10 ఏండ్ల కేసీఆర్ పాలనపై ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, అస్తవ్యస్థ పాలన, కాళేశ్వరం ప్రాజెక్టు, అవినీతి వేల కోట్ల దోపిడీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరాచకాలతో పాటు చంద్రబాబు అక్రమ అరెస్టుపై కేటీఆర్ వ్యాఖ్యలు పార్టీ తీవ్ర ప్రభావం చూపి ఓడిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. స్థానిక రాజకీయ పరిస్థితుల దృష్యా కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని మునుగోడు నియోజకవర్గం టీడీపీ నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో టీడీపి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండీ షరీఫ్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రజెల్ల లింగయ్య, పట్టణ అధ్యక్ష కార్యదర్శిలు గంట అంజయ్య, తోకల యాదయ్య, బోడ బిక్షం, మారగోని పాపయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే గొల్లకురుమల అభివృద్ధి

నవతెలంగాణ-చండూర్

బీఆర్ఎస్‌తోనే గొల్ల కురుమల అభివృద్ధి సాధ్యమని గొల్ల కురుమల జిల్లా నాయకులు గుండెబోయిన వెంకటేశం యాదవ్ అన్నారు. శనివారం ఘట్టుప్పల మండల కేంద్రంలో అన్ని గ్రామాల యాదవ కురుమ ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుసుకుంట్ల ప్రబకార్ రెడ్డిని బలపరుస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని తీర్మానించారు. గొల్ల కురుమల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాదవ సంఘం నాయకులు జక్కిడి విక్రం యాదవ్ షేరుగూడెం సర్పంచ్ పాన్కేర్లా నర్సింహా ఎంపీటీసి గోరిగే సత్తయ్య కురుమ యువ చైతన్య సమితి రాష్ట ఉపాధ్యక్షుడు కుండే వెంకటేశం మంగ వెంకటేష్ గుండెబోయిన బాలకృష్ణ యాదవ్ మాజీ సర్పంచ్ మలిగే శ్రీషెలం నల్లవెల్లి రాజు కుండే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జానారెడ్డి విస్తృత ప్రచారం



నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారంలో జానరెడ్డి జోరు పెంచారు. జయవీర్ గెలుపు ఖాయం అయినప్పటికీ భారీ మెజార్టీ కోసం కృషి చేస్తున్నామన్నారు. అందులో బాగంగా శుక్రవారం మండల కేంద్రంలో చలకుర్తి, పెద్దవూర మండల కేంద్రంలో మాజీ మంత్రి జానారెడ్డి ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. సాగర్ ఎడమ కాలువ పైన 46 లిఫ్ట్ లు ఏర్పాటు చేసి 2లక్షల ఎకరాలకు సాగు నీళ్లు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పతకంలో నియోజకవర్గం 35 వేల ఇండ్లు కట్టించామని అన్నారు.ఈ సందర్భంగా జయవీర్ మాట్లాడుతూ అనుముల గ్రామం తన సొంత గ్రామమని అక్కడి ప్రజలందరూ తన కుటుంబ సభ్యులేనన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటిసి రామావత్ శంకర్ నాయక్,సర్పంచ్ తుమ్మల పల్లి లలిత వెంకట్ రెడ్డి,ఎంపీటిసి గోదాల నారాయణ రెడ్డి,మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి,జిల్లా నాయకులు గడ్డం పల్లి వినయ్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిలారి మురళీకృష్ణ, పగడాల నాగరాజు, చల్ల హన్మంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పోలింగ్‌కు ఏర్పాట్లు షురూ

- ఈవియం కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



నల్లగొండ జిల్లాలో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గంకు సంబందించి గురువారం ప్రారంభమైన ఈవిఎంలు, బ్యాలెట్ యూనిట్‌లు, కంట్రోల్ యూనిట్‌లు, వివి ప్యాట్ల కమిషనింగ్ ప్రక్రియను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్‌వి కర్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాలెట్ యూనిట్లలో పేపర్ బ్యాలెట్ పేపర్ లోడింగ్ ప్రక్రియ ఎంతవరకు పూర్తి చేశారు. ఇంకా ఎన్ని బ్యాలెట్ యూనిట్లు పెండింగ్లో ఉన్నాయని సెక్టార్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ యూనిట్‌లో అభ్యర్థుల నమోదును వారి ఏజెంట్ల సమక్షంలో చేసి వారందరికీ ఒకసారి అవగాహన కలిగించాలన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో అభ్యర్థుల ఏజెంట్లు, ఇంజనీర్లు, సెక్టార్ ఆఫీసర్లు మాక్ పోల్ నిర్వహించి సర్టిపై చేయాలన్నారు. అన్ని సరిచూసుకున్నాక సంబంధిత ఈవీఎంలపై లేబుల్లను వేసి ఉంచాలన్నారు. అదే విధంగా రిజర్వ్ లో ఉన్న ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లను కూడా కమిషనింగ్ చేసి సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా 30వ తేదీన పోలింగ్ ఉన్నందున, 29వ తేదీన డి అర్.సి. సెంటర్‌లో ఉదయం నుంచే ఎన్నికల సామాగ్రి బూతుల వారీగా పంపిణీకి సిద్ధంగా ఉంచాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున తడవని ప్రదేశాలైన పెద్దపెద్ద హాల్స్, వరండాలు, మొదలగు ప్రదేశాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆర్. ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ దామోదర్ రావు మిర్యాలగూడ నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



- ఎమ్మెల్యే అభ్యర్థి జయవీర్ రెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు చేరిక

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ పైలాన్ కాలానికి చెందిన ఆటో యూనియన్ కార్మికుల 30 కుటుంబాలు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, తిరుమలకొండ మోహన్ రావు ఆధ్వర్యంలో సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జయవీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జయవీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2,500లు, రైతు భరోసా ద్వారా ఎకరానికి 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు, గృహజ్యోతి పథకంతో ప్రతి మహిళ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేనివారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు, యువ వికాసం కింద 5 లక్షల విద్య భరోసా కార్డు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదాసు విక్రమ్, ఆర్.రంగ నాయక్, ఆటో యూనియన్ నాయకులు ఉన్నారు.

భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మాడుగులపల్లి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు సమక్షంలో శుక్రవారం పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. మండల పరిధిలోని ఇసుక బాయ్ గూడెం గ్రామానికి చెందిన నాయకులు, ఐఎన్‌టిసి యూనియన్ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు సామ వెంకన్న, వారి అనుచరులతో మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతురాజు ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, ఉప సర్పంచ్ బిక్షం గౌడ్, సుందర్, సామ చిన్న వెంకన్న



బొజ్జ చిన్న వెంకులను గెలిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీళ



నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులును గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీళ అన్నారు. శుక్రవారం పట్టణంలో మూడవ వార్డు, శివాజీ నగర్‌లో బొజ్జ చిన్న వెంకులు విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరిక్తితో ఉన్నారన్నారు. అవినీతి కాంగ్రెస్, అవకాశవాద బీఆర్ఎస్ పార్టీలను ఓడించి ప్రజల కోసం పనిచేసే బొజ్జ చిన్న వెంకులు ను గెలిపించాలన్నారు. ప్రజల కోసం నిలబడే కమ్యూనిస్టులకు రానున్న ఎన్నికల్లో అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు బహు రోజు ఇందిరా, చెన్న బోయిన నాగమణి, సాకుంట్ల నరసింహ, ఏర్పుల తాజేశ్వర్, గింజల లక్ష్మి, ఆర్ ఇందిరా, విజయ, జానమ్మ పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

నవతెలంగాణ-నాంపల్లి



మతోన్మాద బీజేపీని ఓడించాలని, ప్రజా పోరాటాల వారధి సీపీఐ(ఎం) కు మద్దతు ఇచ్చి మునుగోడు అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం నాంపల్లి మండలంలోని గట్లమల్లేపల్లి, రేవల్లి, జమ్మిగడ్డ పసునూరు, నాంపల్లి చిట్టెంపాడు, నేమిల్లగూడెం, దామెర, నేరెళ్లపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులకు ఓట్లు లేవు గెలవరని అన్న రాజగోపాలరెడ్డి ఎర్ర జెండా మెడలో వేసుకుని తిరగడం సిగ్గుమాలిన చర్య అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో సాగునీటి కై త్రాగునీటి కై పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనని అన్నారు. కమ్యూనిస్టులు పోరాటం వలనే గ్రామాలలో ఇండ్ల స్థలాలు దక్కాయని అట్టి స్థలాలను చిన్నాభిన్నం చేశారని అన్నారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, కే రాజు, పల్లేటి వెంకటయ్య, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిత్రమా రాత్రి కలుద్దాం....



- పగలు ప్రచారం... రాత్రి వ్యూహం
- ప్రణాళికతో ముందుకెళ్తున్న అభ్యర్థులు
- సామాజిక వర్గాల వారీగా సమావేశాలు
- కుల పెద్దలతో మంతనాలు
- ఓటర్లను ఆకర్షించేందుకు పడరాని పాట్లు

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఎన్నికల ప్రచారం రోజురోజుకు ముమ్మరవుతోంది.గెలుపు లక్ష్యంగా అభ్యర్థులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు.ఇందులో భాగంగా అనుచరులను రంగంలోకి దింపు ముఖ్యులను రంగంలోకి దింపి ఓటర్లను ఆకర్షించేందుకు యత్నిస్తున్నారు.ప్రధానంగా సామాజిక వర్గాల వారిగా సమావేశాలు నిర్వహించి ముందస్తుగా హామీలు ఇచ్చి గెలుపునకు సహకరించాలని కోరుతున్నారు.కుల పెద్దలను రహస్యంగా సంప్రదిస్తున్నారు. పగలు ప్రచారం..రాత్రి మంతనాలు సాగిస్తూ అభ్యర్థులతో పాటు వారు అనుచరులు పడరాని పాట్లు పడుతున్నారు. అన్ని సామాజిక వర్గాల మద్దతు లభిస్తే విజయం సునాయాసమన్న భావనలో అభ్యర్థులున్నారు.కుల సంఘాలు వారిగా ఓటర్లను గుర్తించేందుకు ప్రత్యక్షంగా టీమును తయారుచేసుకొని తీసివేతలు.. కూడికలు మొదలుపెట్టారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు వెళ్లి ఓటు అడిగే సమయం లేదు దీంతో పాటు ప్రధాన గ్రామాలపై దృష్టి సాధించిన నేతలు పగలు ప్రచారం చేస్తూ రాత్రివేళ మంతనాలు చేస్తున్నారు..

కుల పెద్దలతో మంతనాలు

ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు కులాలు.. మతాల వారిగా ఓటర్లను గుర్తించి ఆయా వర్గాలకు చెందిన పెద్దలతో మంతనాలు చేస్తున్నారు. ప్రతిరోజు సమయం దొరికినప్పుడు ఫోన్లో లో వారిని ఆప్యాయంగా పలకరించి గెలుపునకు సహకరించాలని కోరుతున్నారు. ఎక్కడపడితే అక్కడ కుల సంఘాల పేరుతో ఆత్మీయ సమ్మేళన ఏర్పాటు చేసుకొని తమ పార్టీకి మద్దతు పలకాలని కోరుతున్నారు.ఇదే సమయంలో స్థానిక సమస్యలు,భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వారితో ప్రసవించి గెలిచిన వెంటనే పరిష్కరిస్తామని హామీలిస్తున్నారు. ప్రతి ఎన్నికల్లో కొన్ని సామాజిక వర్గాలు అభ్యర్థుల గెలుపోటములను శాసిస్తున్నారు.అలాంటి సామాజికవర్గాన్ని గ్రామాల వారిగా గుర్తించేందుకు అభ్యర్థులు పక్క ప్రణాళిక రూపొందించుకునే పనిలో నిమగ్నమయ్యారు. జిల్లాలోని నియోజకవర్గాల్లో ఎక్కువ ఓటు కలిగి ఉన్న సామాజిక వర్గాన్ని గుర్తించి వారి మద్దతును తమ వైపు తిప్పుకొని పనిలో పడ్డారు...

రెండు వైపులా వారే..

పోటీలో ఉన్న అభ్యర్థులు ఎవరిని నమ్మాలో...? ఎవరిని దూరంగా ఉంచాలో అర్థం కాని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉదయం అభ్యర్థి ప్రచారంలో కనిపిస్తున్న వ్యక్తులు చీకటి కాగానే మరో అభ్యర్థి శిబిరంలో చేరిపోతున్నారు. మందు, విందు, పార్టీలో మునిగి తేలుతున్నారు. ఒక్కరుగా వెళ్లకుండా కొంతమందిని పోగేసుకుని వెళ్తున్నారు. వీరిని బుజ్జగించడానికి అభ్యర్థులు తంటాలు పడుతున్నారు.మరికొందరు ఇప్పటికే ఫిరాయింపులకు పాల్పడి చేరిన పక్షం వైపు చక్రం తిప్పుతున్నారు..

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-భువనగిరి



బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో వలిగొండ మండలం సంబంధించి కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బు శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లంకి పూజిత, ఎన్ ఎస్ యు ఐ మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు,ఆర్యవైశ్య జిల్లా కార్యదర్శి బెల్దే శ్రీనివాస్ గుప్తా, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి పంజాల రమేష్ గౌడ్, బోధన్ పోచంపల్లి మండలం ఇంద్రాల గ్రామ మాజీ సర్పంచ్ తింగరికారి వెంకటేష్, పెద్ద ఎత్తున వలిగొండ పోచంపల్లి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. . ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు మన ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్నారని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ,గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టారు ఆకర్షితులై ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజా సంక్షేమం కేసీఆర్ ఒకరితోనే సాధ్యం


నవతెలంగాణ-రాజపేట



ఆలేరు మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేసి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఓటును సద్వినియోగం చేయాలని ప్రజా సంక్షేమం కేసీఆర్ ఒక్కరి తోనే సాధ్యమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజాపేట మండలం బసంతాపురం, కల్వపల్లి, నమిల, దూది వెంకటాపురం, లక్ష్మక్కపెళ్లి, సోమవారం, బొందుగుల, పారుపల్లి, బూరుగుపల్లి, కురారం, జాల, కొత్తజాల, సింగారం గ్రామాల్లో పర్యటించి ప్రజలనుదేశించి ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు .మంగళ హారతులతో డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. ప్రజలకు మరింత సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌మొత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగబాలు, కల్లూరి రామచంద్రారెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సట్టు తిరుమలేశ, సందిల భాస్కర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, ఎడ్ల స్వరూప రామచంద్ర రెడ్డి, ధర్మేందర్ సింగ్ , కర్ల కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మార్గంగా సభకు రేవంత్ రెడ్డి


నవతెలంగాణ-ఆలేరుటౌన్



టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు, ఎనుముల. రేవంత్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, బీర్ల. ఐలయ్య గెలుపు కోరుతూ నియోజకవర్గంలోని సైదాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగకు హెలికాప్టర్ లో రావాల్సి ఉండగా, వాతావరణం అనుకూలించ కపోవడంతో, నకిరేకల్, తుంగతుర్తి సభలు ముగించుకొని రాత్రి పొద్దుపోయాక సభా స్థలానికి చేరుకున్నారు. వాతావరణం అనుకూలించక పోవడంతో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కొద్ది దూరం వెనక్కి వెళ్లి రావడంతో సభకు హాజరైన జనం రేవంత్ రాక కోసం వేచి చూడాల్సి వచ్చింది. నకిరేకల్, తుంగతుర్తి, ఆలేరు, కామారెడ్డి నియోజక వర్గాలలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎన్నికల. ప్రచారం నిర్వహించాల్సి ఉండగా రోడ్డు మార్గంగా వెళ్లడంతో సభలకు ఆలస్యమైంది. రేవంత్ రెడ్డి వెంట టీపీసీసీ నాయకులు అద్దంకి దయాకర్, అయోధ్యరెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 14వ వార్డులోని 40,44 బూతుల్లో శుక్రవారం సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితోనే మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్లు అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. కారు గుర్తుకు ఓట్లు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, పాశం సంజయ్‌బాబు, బొంగు జంగయ్యగౌడ్, ఉడుగు రమేశ్‌గౌడ్, వర్కాల రవిగౌడ్, అప్పిడి కిరణ్, మున్న పబ్బారి రాజు, దొడ్డి గణేశ్, బల్లెం సైదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండలంలోని బండసోమారం గ్రామ సర్పంచ్ నానం పద్మకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిన వల్లందాసు బాలరాజు, వల్లందాసు సురేష్, సురుపంగ జంగయ్య చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురుపంగ మాధవి ఐలయ్య, గ్రామశాఖ మజ్జిగ కుమార్, యూత్ అధ్యక్షులు నల్లమాసు నరేష్ గౌడ్, యాట వెంకటేష్ లు పాల్గొన్నారు.

శ్రీ మత్స్యగిరి లక్ష్మినర్సింహా స్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లను, స్వామి వారి కళ్యాణ ఏర్పాట్లను శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ ప్రాంతీయ సంయుక్త కమీషనర్ రామకృష్ణా రావు స్వామి వారిని దర్శించుకొని పనులను పరిశీలించారు. ఉదయం నుండి ద్వారతోరణ, ధ్వజ కుంభ ఆరాధన, మూర్తి కుంభారాధన, చతుస్థానార్చన, నిత్య హోమాలు, పూర్ణాహుతి, శ్రీ స్వయంభు స్వామివారికి నవ కలశ స్నపనం, బలిహరణం, నివేదన,తీర్థప్రసాద గోష్ఠి మొదలగు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జమ మజీద్ సర్వసభ్య కమిటీ సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శుక్రవారం జమా మజీద్ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అభివృద్ధి అంశాల గురించి చర్చించారు. ప్రస్తుత కమిటీ సదర్ అజ్మత్ వారి కమిటీ సభ్యులను రద్దు చేస్తున్నట్లు తీర్మానం చేశారు. నూతన కమిటీని డిసెంబర్ 8వ తేదీ శుక్రవారం జుమా నమాజ్ తర్వాత ఎన్నుకోనున్నట్లు వారు తిర్మానించినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకుడు బాలయ్య

నవతెలంగాణ-భువనగిరిరూరల్



తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శెట్టి బాలయ్య యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆకాంక్ష నెరవేరాలంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గద్దె దింపి కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమన్న బాలయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్, భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్ పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయం ఖాయం

నవతెలంగాణ-భువనగిరి



రానున్న శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయం కోసం కార్యకర్తల కృషి చేయాలని ప్రజలు ఆశీర్వదించాలని రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆరో వార్డులో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో నాయకులు ముల్కల సత్యనారాయణ, తుమ్మల పాండు, నీల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

భువనగిరి లోని రాయగిరి నుండి కాంగ్రెస్, బీజేపీ పార్టీలను వీడి బి.ఆర్.ఎస్ పార్టీ లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, భువనగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య సమక్షంలో సుమారు 50 మంది యువకులు చేరారు.

కొల్లూరు అభివృద్ధికి సునీతా మహేందర్ రెడ్డి కృషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొల్లూరు గ్రామ అభివృద్ధికి ,ఎమ్మెల్యే, గొంగిడి. సునీత మహేందర్‌రెడ్డి కట్టుబడి అభివృద్ధి పనులు చేశారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెక్ డ్యాము, నూతన గ్రామపంచాయతీ భవనము ఎమ్మెల్యే సునీత ప్రత్యేకత నిర్మించారు అన్నారు. తానే చేశానని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, అభివృద్ధి పథకాలు తన వాళ్లే వచ్చాయని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి అబద్ధపు ప్రచారం నిర్వహిస్తున్నారని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మదనపల్లి సర్పంచ్, కోటగిరి. పండరి ఏఎంసీ, డైరెక్టర్ కోర్కోపుల. కిష్టయ్య నాయకులు వెంకట పాపిరెడ్డి గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన అక్కనెపల్లి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సేవా ఫౌండేషన్ చైర్మన్ కుక్కల దిలీప్ కుమార్ రాములమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఆమె కుమారుడు అక్కెనెపెల్లి రాము, కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులను అందచేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల జయప్రకాశ్, పాల వేణు, కుక్కల గణేష్, పెరిక సాయి బాబా, వల్లపు నరేష్, లేదల్ల రాజు, గుమిడెల్లి నరేష్, మామిళ్ల కళ్యాణ్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సేవా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్లులక్ష్మీ విజయం ఖాయం

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలపరిధిలోని వెల్లిదండ సుభాష్ నగర్ గ్రామాలలో హుజూర్నగర్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మి విజయం ఖాయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. శుక్రవారం ఆయన వెల్లిదండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కమ్యూనిస్టుల పట్ల ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రజా సమస్యలపై నీతిగా, నిజాయితీగా నిరంతరం పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి లేనన్నారు.ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్కె.యాకుబ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు ఏకలక్ష్మి మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య, గ్రామ శాఖ కార్యదర్శి ములకలపల్లి కాశయ్య, మాజీ ఎంపీటీసీ యానాల సుశీల, నాయకులు యానాల భిక్షం, కామళ్ల దేవమాణిక్యం, యానాల ప్రమీల,డీవైఎఫ్ఐ నాయకులు యానాల గోపి,యానాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

నవతెలంగాణ-సూర్యాపేట

కళ్ళ ముందు కనిపిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని మంత్రి సతీమణి గుంటకండ్ల సునీత విజ్ఞప్తి చేశారు.శుక్రవారం స్థానిక 25 వార్డులో కౌన్సిలర్ ఆకుల లవకుశతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించి ఆమె మాట్లాడారు. సూర్యాపేట అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు.కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు.



నాలుగేండ్ల కిడ్‌లో 15 ఎంఎం కిడ్నీ స్టోన్

- హెల్తీపై హాస్పిటల్‌లో విజయవంతంగా రిస్కీ ఆపరేషన్

నవతెలంగాణ-సూర్యాపేట

నాలుగేండ్ల బాలుడి మూత్రపిండంలో 15 ఎంఎం పరిమాణంలో ఉన్న రాయిని అత్యంత భద్రత ప్రమాణాల మధ్య వైద్యులు విజయవంతంగా తొలగించి శస్త్ర చికిత్స నిర్వహించారు.శుక్రవారం తుంగతుర్తి కేంద్రానికి చెందిన అండెం శివాన్స్(4) నెల రోజుల నుండి మూత్రంలో మంట, తీవ్రమైన నొప్పితో బాధపడు తున్నాడు.పట్టణంలోని రెండు, మూడు ప్రయివేట్ హాస్పిటల్స్ తిరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు పట్టణంలోని హెల్తీపై ఆస్పత్రికి వచ్చి అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోగా కిడ్నీలో 15 ఎంఎం పరిమాణంలో రాయి ఉన్నట్టు తేలింది.బాబు వయస్సు కేవలం నాలుగేండ్లు కావడం, రాయి పరిణామం చాలా పెద్ద స్థాయిలో ఉండడంతో పాటు హిమోగ్లోబిన్ శాతం కేవలం 9 ఉండడం బాబుకు తీవ్రమైన దగ్గు కూడా ఉండడంతో ఆపరేషన్ ప్రక్రియ కఠినంగా మారింది.ఇలాంటి విపరీత అనుకూలతల మధ్య కూడా హెల్తీపై హస్పటల్ బృందం శుక్రవారం అవిశ్రాంతంగా కృషిచేసి అత్యాధునిక లాప్రోస్కోపిక్ విధానం ద్వారా ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచితంగా ఆపరేషన్ నిర్వహించారు. బాబుని పరిపూర్ణ ఆరోగ్యవంతంగా డిశ్చార్జ్ చేయడం జరిగిందని హాస్పిటల్ వ్యవస్థాపక చైర్మెన్ మతకాల చలపతిరావు తెలిపారు. అంకితభావంతో పని చేసి సత్ఫలితాలు చూపెట్టే తమ వైద్యబృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.వైద్య కష్టతరమైన సమస్యలు ఉన్న ప్రజలు తమ హాస్పిటల్ ను సంప్రదించి తగు చికిత్సలు తీసుకోవచ్చని కోరారు.



మొన్న బీఆర్ఎస్‌లో ... ఇవాళ కాంగ్రెస్‌లో

- పోటీపడి మరీ కండువాలు మారుస్తున్న నేతలు
- అయోమయంలో క్యాడర్

నవతెలంగాణ-కోదాదరూరల్

ఎన్నికలవేళ... నేతల తీరుతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.ఈరోజు ఉన్న నేత రేపు ఏ పార్టీలోకి వెళుతున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది.నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం ఒక పార్టీలో ఉన్న నేత మరుసటి రోజే మరో పార్టీకి మారుతున్నారు.దీంతో అతని నమ్ముకున్న క్యాడర్ అయోమయానికి గురవుతున్న పరిస్థితి. ఇటీవల అనంతగిరి మండల కేంద్రంలో జరిగిన సంఘటన మరువకముందే.. పట్టణంలో కాంగ్రెస్‌లో కొనసాగుతున్న మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ తెప్పని శ్రీనివాసరావు ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా మెడలో కప్పుకొని బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీకి గడపగడపకు ప్రచారం కూడా చేశారు.బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు రోడ్‌షోకు కూడా జనాన్ని తరలించి బీఆర్ఎస్‌లో చురుకుగా పనిచేసేలా చేశారు.ఏమైందో ఏమో కానీ శుక్రవారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని ఆపార్టీలో చేరారు.పార్టీలో చేరిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో పట్టణ ప్రజలు ఒకింతఅయోమయానికి గురయ్యారు.



28, 29వ తేదీల్లో ఫిర్యాదులను పరిశీలించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

శాసన సభ సాధారణ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ ఆదేశించారు. శుక్ర వారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నోడల్ అధికారుల తో సమావేశం నిర్వహించి నోడల్ అధికారుల వారీగా ఎన్నికల ఏర్పాట్లు సమీక్షించారు.రిటర్నింగ్ అధికారి కార్యాలయం లో ఎన్నికల పోలింగ్ రోజున కంట్రోల్ రూం ఏర్పాటు చేసి వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్, కమ్యునికేషన్ ప్లాన్,మీడియా మానిటరింగ్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ ముందు రోజు నవంబర్ 29 న, పోలింగ్ రోజు నవంబర్ 30 న రాత్రి తీసుకు వెళ్ళటానికి అర్టిసి నియోజకవర్గ వారీగా ఈ నెల 26 లోగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది కి టిఫిన్, భోజన ఏర్పాట్లు కు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు విద్యుత్, టాయి లేట్ లు,ఫ్యాన్ లు,పూర్తి, రిపేరులు ఉంటే చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ. ని ఆదేశించారు. నియో జకవర్గ వారీగా ఒక్కొక్క నియో జకవర్గంలో మోడల్ పోలింగ్ స్టేషన్‌లు 5, మహిళలు నిర్వహించే పోలింగ్ స్టేషన్‌లు 5, నియోజకవర్గంలో ఒకటి చొప్పున యూత్, పిడబ్లుడి నిర్వహించే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో జడ్పి సిఈఓ, అర్బన్ ఏరియా లో మెప్మా పిడి, యూత్ నిర్వహించే పోలింగ్ స్టేషన్ లు మార్కెటింగ్ ఏడి, నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ లు,పిడబ్యుడి. నిర్వహించే పోలింగ్ కేంద్రాలు మహిళా శిశు సంక్షేమ శాఖ పిడిలు చర్యలు తీసుకోవాలని అన్నారు. హెూం ఓటింగ్ ఆయా నియోజకవర్గాల్లో వేయని వారికి నిర్దేశిత తేదీలలో పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బంది ఇతర జిల్లాలలో ఓటు ఉన్న వారు 26, 27 తేదీల్లో నల్గొండ కెపికె కళాశాలలో జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన బాక్స్‌లలో పోస్టల్ బ్యాలెట్ వేయటానికి ఏర్పాటు చేయాలని పోస్టల్ నోడల్ అధికారిని ఆదేశించారు. శనివారం నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ఓపిఓ శిక్షణలో ఓపిఓలు, పోలీస్ సిబ్బంది ఓటు వేయనున్నట్లు తెలిపారు. మానిటరింగ్ కేంద్రం ద్వారా 28, 29 తేదీల్లో పిర్యాదులు పరిశీలి ంచాలని నోడల్ అధికారిని ఆదేశించారు. పోలింగ్ రోజు ఓటర్ టర్న్ ఔట్ నిర్ణీత ప్రోఫార్మలో సేకరించాలని సిపిఓను ఆదేశించారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీమ్‌లు చురుగ్గా పని చేయాలని అన్నారు. కౌంటింగ్ సెంటర్‌లో అగ్ని మాపకశాఖ ఫైర్ ఎక్స్టిం గిషర్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశం లో వివిధ శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు.





నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత గాదరికే దక్కింది

నవతెలంగాణ-నూతనకల్

తుంగతుర్తి నియోజకవర్గాన్ని కాలేశ్వరం జలాలను అందించి సాగు భూమిని సస్యశ్యామలం చేసిన ఘనత గాదరి కిశోర్‌కుమార్‌కే దక్కిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని లింగంపల్లిలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేసే సంక్షేమపథకాలను ఓటర్లకు అవగాహన కనిపించే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపైనా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమపథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మున్న లక్ష్మీమల్లయ్య, ఉపసర్పంచ్ మున్నా లింగయ్య పాల్గొన్నారు.

గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికే టీఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలకేంద్రంలో శుక్రవారం తెలంగాణ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మ్రార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు తప్పట్ల శ్రీరాములు మాదిగ మాట్లాడారు.సూర్యాపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డికి సంపూర్ణమద్దతు ప్రకటిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్‌కుమార్‌మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు పాతకోట్ల రమేశ్‌మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు మల్సూరు మాదిగ, ఆత్మకూరు మండల అధ్యక్షులు బుల్లె అశోక్‌మాదిగ,ములకలపల్లి ఎల్లయ్యమాదిగ, రవీందర్‌మాదిగ, సురేష్ మాదిగ, పల్లెల జంపయ్యమాదిగ, లింగయ్య, ధనమ్మ, మనీషా పాల్గొన్నారు.

దొంగలకు సద్దులు మోసే వారికి బుద్ధి చెబుదాం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

చరిత్ర ప్రాముఖ్యత కలిగిన ఆత్మకూర్ (ఎస్) గ్రామాన్ని కాపాడాలంటూ ఆత్మకూర్ (ఎస్) అఖిలపక్షం కమిటీ సభ్యులు శుక్రవారం ఆత్మకూరు (ఎస్) మండల కేంద్రంలో కరపత్రాలను విడుదలచేశారు. దొంగలకు సద్దులు మోసే వారికి బుద్ధి చెబుదాం. అనే పేరుతో కరపత్రాలను విడుదల చేశారు.ఆత్మకూర్ ఎస్ మండలం కేంద్రంలో సహజ వనరులను కొల్లగొడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి అభివృద్ధిని అడ్డుకున్న కొంతమంది వ్యక్తులను ప్రధానంగా విమర్శిస్తూ ఈ పత్రాలను ఆవిష్కరించారు. ప్రధానంగా రైతుబంధు, కొండలు, గుట్టలు, క్రషర్ మిల్లులు ఉన్న వ్యక్తులకు రైతుబంధు వస్తుందంటూ పేర్కొన్నారు. దీంతోపాటుగా అభివృద్ధి పేరుతో ఆత్మకూర్ మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు వెడల్పులు ఇండ్లు కోల్పోయిన బాధితులకి నేటి వరకు నష్టపరిహారం చెల్లించలేదని, వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాకి కృపాకర్ రెడ్డి, కాకి జార్జి రెడ్డి, తంగెళ్ల పెద్ద వీరారెడ్డి ,కాకి రంగారెడ్డి, ములకలపల్లి లక్ష్మయ్య ,కొప్పుల శేఖర్ రెడ్డి, కసగాని మల్సూరు, గొట్టుముక్కల కృష్ణారెడ్డి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గుణగంటి శ్రీను, బీజేపీ నాయకులు చందా కృష్ణమూర్తి, బైరెడ్డి వెంకటరెడ్డి, పందిరి మాధవరెడ్డి, రాచమల్ల సంతోష్,మేకల పుల్లయ్య గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు ఉప్పల శ్రీశైలం యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్ దొంగ పట్టుబడి, రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-నేరేడుచర్ల

చైన్ స్నాచింగ్ కు పాల్పడిన వ్యక్తిని పట్టుబడి చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు.నేరేడుచర్ల ఎస్సై పీ. పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. భూక్యా రవి ,తండ్రి నాగు, వయసు: 30సం.లు,కూలి పనులు చేస్తూ నివసిస్తున్న రాఘవాపురం గ్రామం, పాలకవీడు మండలంనకు చెందిన నేరస్థుడు తేదీ: 21 న రాత్రి సుమారు 08 గంటల సమయములో నేరేడుచెర్ల పట్టణం నందు గల జనగబాయి ఏరియా నందు రాయి. సైదమ్మ భర్త మట్టయ్య, వయసు: 70సం. లు అను ఆమె,తన ఇంటి ముందు నిలబడి ఉండగా, నేరస్థుడు ఆమె మెడలో ఉన్న 2 తులాల బంగారు పూస్తేల తాడు మరియు 2 తులాల నల్ల పూసల గొలుసు బలవంతముగా గుంజుకొని వెళ్లినాడని .నేరస్థుడు తను దొంగతనము చేసిన సొత్తును నేరేడుచెర్ల నందు అమ్ముదామని అనుమానాస్పదముగా తిరుగుతుండగా,పట్టుబడి చేసి దొంగిలించబడిన 2 తులాల బంగారుపుస్తెలతాడు,2 తులాల నల్లపూసల గొలుసును, దొంగతనానికి ఉపయోగించిన స్పెండర్ ప్లస్ మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఘనంగా కార్తీక వనమారాధన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని నాగులపహాడ్ గ్రామంలోని త్రికూటేశ్వర ఆలయం వద్ద కార్తీక వనసమారాధన శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంకరమద్ది సావిత్రమ్మ, కొండ నాగమ్మ, తిరుపతమ్మ, సుకన్య, పద్మ, లక్ష్మీ, సంతోషి, వరమ్మ, విమల, పుష్ప, శ్రీలత, అశ్విని, సావిత్రమ్మ, వెంకటమ్మ వనమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బి ఆర్ ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను ఆశీర్వదించి గెలిపించాలని తిరుమలగిరి జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్ అన్నారు.శుక్రవారం తిరుమలగిరి మండలపరిధిలోని మర్రికుంటతండా గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమం పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవానాయక్, ఆకులవీరయ్య, ఎంపీటీసీ పొన్నం సమత వెంకన్న, మండల కో ఆప్షన్ సభ్యులు మౌలానాఆజాద్, గ్రామశాఖ అధ్యక్షులు బానోతు రవికుమార్, సికిందర్, సూరి, కర్నాకర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

